తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 07 ఫిబ్రవరి 2025 | పేజీలు-20

# డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ రాస్తారోకో



## అఖిలపక్షం ఆధ్వర్యంలో నర్సాపూర్ బంద్

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

గుమ్మడిదల మండలం ప్యారా నగర్ లో జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు వ్యతిరేకిస్తూ నర్సాపూర్ లో బారాస,భాజపా నాయకులు గురువారం రోడ్డెక్కారు.నర్సాపూర్ పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద బైఠాయించి.మానవహారం రాస్తారోకో నిర్వహించారు.దీంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఇది మరొక లగాచర్ల:- ఎమ్మెల్యే అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో బంద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి పేర్కొన్నారు.

# 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి

కెపిహెచ్బి కాలనీ 5వ పేస్ లో ప్రభుత్వం ఆసుపత్రికై కేటాయించిన 1.72 ఎకరాల స్థలములో వెంటనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులతో కలిసి ఆసుపత్రికై కేటాయించిన స్థలం వద్దకు ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలియజేస్తూ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తూ ఉన్న సుమారు 4, 5 లక్షల జనాభాకు రోగాలు వస్తే ఆదుకోవడానికి ఆసియాలోనే పెద్ద కాలనీ అని గొప్పగా చెప్పుకునే కెపిహెచ్బి కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు.





# రేషన్ కార్డులకు కిరికిరి

తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. పిల్లల పేర్లు జోడింపు, మరణించిన వారి పేర్లు తొలగింపు..ఇలా రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణతో పాటు జారీ ప్రక్రియ ప్రారంభించింది



# పీర్జాదిగూడలో జోరుగా అక్రమ నిర్మాణాలు



## అట్టి నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులే ఆద్యులు

## కార్పొరేషన్ ఆదాయానికి గండి..నిండుగా వారి జేబులు

## స్పెషల్ ఆఫీసర్ అయినా స్పందిస్తారా

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.అనుమతి లేని నిర్మాణాలపై ప్రజలు ఫిర్యాదు చేస్తే ప్రజాప్రతినిధుల ఒత్తిడులు ఉన్నాయని అయిదు సంవత్సరాలు దాటవేత ధోరణితో పబ్బం గడిపిన అదికారులు, పాలకవర్గం పదివి కాలం ముగిశాక కార్పొరేషన్ పరిదిలో భారి షెడ్లు నిర్మిస్తున్న వాటిపై అనేక మార్లు పట్టణ ప్రణాళిక అదికారులకు ఫిర్యాదు చేసిన కనీసం అటువైపు చూడకుండ వ్యవహరిస్తుండడం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిస్తుంది.వీటపై నగర కమీషనర్ కు ఫిర్యాదు చేసిన ఆయన కూడ పట్టనట్లు వ్యవహరిస్తుండడం ఇలాంటి వింత పరిస్థితి రాష్ట్రంలో మరెక్కడా లేదనే చెప్పాలి..

# రేషన్ కార్డులకు కిరికిరి

హైదరాబాద్

తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. పిల్లల పేర్లు జోడింపు, మరణించిన వారి పేర్లు తొలగింపు..ఇలా రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణతో పాటు జారీ ప్రక్రియ ప్రారంభించింది. జనవరి 26న మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశారు. ఇక కొత్త రేషన్ కార్డులకు మార్గం సుగుమం అయ్యిందని దరఖాస్తుదారులు భావించారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.కొత్త రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం నూతన నిబంధనలను అమలులోకి తెచ్చింది. 360 డిగ్రీ సాఫ్ట్వేర్ తో రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న వారి ఆదాయ వివరాలను ఆధార్ కార్డు సాయంతో స్కాన్ చేస్తున్నారు. దీంతో దరఖాస్తుల ఆదాయ వివరాలు, వారికి కారు ఉన్నా, ప్లాట్లు, ఇళ్లు ఉన్నా స్పష్టంగా తెలుస్తుంది. ఎక్కువ ఆదాయ వనరులు ఉన్న వారి దరఖాస్తులను అధికారులు తిరస్కరణ జాబితాలో పెడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు... ఆదాయ లెక్కింపు విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు మార్చి అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇటీవల మండలానికి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా వంటి పథకాలు అమలుచేశారు. కొత్త కార్డులు పొందిన వారికి వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం, ఇతర సరకులు పంపిణీ చేయనున్నారు. పదేళ్ల నుంచి కొత్త కార్డులు, మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ప్రజాపాలన, కుటుంబ సర్వేలో అనేక మంది కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఎంత మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

## కులగణనలో శాస్త్రీయత ఎక్కడ

**హైదరాబాద్ :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్ చేశారని.. మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఈటల తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ తనకు ఫోన్ చేసి పిలిచారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. తానంటే గిట్టని వారు.. సోషల్ మీడియాలో ఉండే కొందరు సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఈటల ఘాటుగా స్పందించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈటల రాజేందర్ ఖండించారు.తాను చాలా కాలంగా బీఆర్ఎస్, కేసీఆర్ విషయంలో తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెబుతూనే ఉన్నప్పటికీ.. కొంతమంది కావాలనే పనిగట్టుకుని మరీ.. తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పూర్తిగా బాధ్యత లేని వ్యక్తుల శాడిజమని అభిప్రాయపడ్డారు. తనపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనే త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటనని ఈటల రాజేందర్ హెచ్చరించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈటల రాజేందర్.. కీలక విషయాలు వెల్లడించారు. మళ్లీ కేసీఆర్ పిలిస్తే వెళ్తారా అంటూ.. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈటల తనదైన శైలిలో స్పందించారు. తామంతా బాధ్యత ఉన్న రాజకీయ నేతలుగా చెప్పుకొచ్చిన ఈటల.. ఇదేమీ పిల్లల ఆట కాదన్నారు. వాళ్ల పార్టీ వాళ్లది, తమ పార్టీ తమదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే తన లక్ష్యమని ఈటల స్పష్టం చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రోజులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని పేర్కొన్న ఈటల రాజేందర్.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ జరిపిన కులగణనలో కూడా శాస్త్రీయత లేదంటూ విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీ-ఈ గ్రూప్ తీసుకొచ్చారన్నది తప్పుడు వాదన అని.. నిజానికి ఆతకుముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ-బీ గ్రూప్‌లో ఉన్నాయని ఈటల వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిష్పక్షపాత దృష్టి, చిత్తశుద్ధి, సరైన ప్రణాళిక ఏమీ లేదన్నారు.ఒక కమిషన్ ఏర్పాటు చేసి.. దానికి చట్టబద్ధత కల్పించి, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కులాలను గుర్తించాకే జనగణన చేయాలని ఈటల రాజేందర్ సూచించారు. ఇలాంటివేవీ చేయకుండా కులగణన పేరిట ప్రజలను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. అవగాహన లేనివారు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ఇది ప్రజలకు ఎటువంటి మేలు చేసే కార్యక్రమం కాదని ఈటల రాజేందర్ అభిప్రాయపడ్డారు.

## రాజేంద్రనగర్ లో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**రంగారెడ్డి :** మంత్రి శ్రీధర్ బాబు గురువారం రాజేంద్రనగర్ లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ సుమారు 30 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను, హిమాయత్ సాగర్ వద్ద వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్, కిస్మత్ పూర్ గ్రామంలో సుమారు 12 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ భవనాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర మాజీ మేయర్లు, మాజీ కార్పొరేటర్, పలువురు నేతలు పాల్గొన్నారు...

## నగరంలో సౌదీ నైట్స్ షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శన

**హైదరాబాద్ :** విలక్షణ కథనాంశంతో సౌదీ అరేబియా ఫిలిం కమిషన్ నిర్మించిన చిత్రాలను బంజారాహిల్స్ లోని ఆర్కే పివిఆర్ లో ప్రదర్శించారు. సౌదీ అరేబియా, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డోమ్ ఎంటర్టైన్మెంట్స్ మహమ్మద్ మురారి తెలిపారు. నగరం తో పాటు బెంగళూరు, ముంబై పట్టణాలలో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య చలనచిత్ర బంధాలను సైతం ఇది బలోపేతం చేస్తుందని ఆశ భవం వ్యక్తం చేశారు. ఇండో సౌదీ మేలవింపు, మీరు దేశాలకు చెందిన కళాకారులతో రూపుదిద్దుకున్న మష్రియాన్ లైఫ్, స్లేవ్ సినిమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లక్కీ మురాని, మజ్హర్ నడియాద్ వాలా, అలీ మురాని తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ

**ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు**

**అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం**

**ఈ షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని**

తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ క్రమంలో బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ఈ అంశంపై ప్రశ్నించని ఎమ్మెల్యేల పని ప్రజలే చూసుకుంటారని మల్లన్న వ్యాఖ్యానించారు. ఈ షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది.

## డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ రాస్తారోకో



నర్సాపూర్(ప్రజాజ్యోతి) గుమ్మడిదల మండలం ప్యారా నగర్ లో జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు వ్యతిరేకిస్తూ నర్సాపూర్ లో బారాస,భాజపా నాయకులు గురువారం రోడ్డెక్కారు.నర్సాపూర్ పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద బైఠాయించి.మానవహారం రాస్తారోకో నిర్వహించారు.దీంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

ఇది మరొక లగాచర్ల:-ఎమ్మెల్యే

అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో బంద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి పేర్కొన్నారు.ప్యారా నగర్ లో నిర్మిస్తున్న డంపింగ్ యార్డును తీవ్రంగా వ్యతిరేకిస్తూ బుధవారం రాత్రికి రాత్రి నాయకులను,ప్రజలను బంధించి పోలీస్ నిర్బంధంలోకి తీసుకోవడం జరిగింది.పోలీస్ పహారాలు 144 సెక్షన్ లో ఉంచినందున దానికి నిరసనగా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్యారా నగర్ కొత్తగూడెం చుట్టుపక్కల అడవి ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల నల్లవల్లి, కొత్తపల్లి,నాగిరెడ్డి గూడ,గుమ్మడిదల,గ్రామాలకు సంబంధించినటువంటి రైతులకు, పంటలకు,నష్టం జరిగి గాలి కాలుష్యం నీటి కాలుష్యం పెరిగిపోయి దుర్వాసన వెదజల్లుతుంది.పోలీస్ పహారాలో ఉన్నటువంటి గ్రామాలను నిర్బంధం నుండి విముక్తి చేయాలని,మరొక లగాచర్ల లాగా ప్రభుత్వం ప్రజల పట్ల నడుచుకుంటుందన్నారు.

డంపింగ్ యార్డ్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం:-వాల్దాస్ మల్లేష్ గౌడ్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్యారానగర్లో చేపడుతున్న డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని భాజపా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్క గ్రామాలతో పాటు నర్సాపూర్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి ఏర్పడుతుంది.ఆ ప్రాంతం నుండి వచ్చే నీరు వలన నర్సాపూర్ రాయరావు చెరువు కలుషితమై సాగు,త్రాగునీటి ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.కలుషితమైన నీటి వలన చెరువులోని చేపలు మృత్యువాత పడతాయి.నర్సాపూర్ అటవీ ప్రాంతంలోనీ వన్యప్రాణులకు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి లేకపోలేదు.అటువంటి చెత్తను హైదరాబాదు నుండి ప్యారా నగర్ లో డంప్ యార్డును ఏర్పాటు చేయడానికి ఖండిస్తూ నర్సాపూర్ స్వచ్ఛందంగా బంద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

డంపు యార్డును విరమించుకోవాలి: సంఘసాని సురేష్ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే నిర్ణయం తీసుకుందో హైదరాబాద్ మహానగరం చెత్త మొత్తం పచ్చటి పొలాల నడుమ ప్యారా నగర్లో డంపును ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి ఏమాత్రం తగదని మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్ అన్నారు.డంప్ యార్డ్ వలన నర్సాపూర్ చెరువు మురికి నదిగా మారుతుంది.దానివలన నర్సాపూర్ చుట్టుపక్కల గ్రామాలలో నీటి కలుషితమై చేపలు మృత్యువాత పడి, మూగజీవాలతోపాటు, మనుషులకు కూడా ప్రాణాపాయం పొంచి ఉంది.ఇప్పుడు ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం డంపియార్డును నిర్మిస్తుందో దాన్ని విరమించుకోవాలని అఖిలపక్షం,మరియు భాజపా డిమాండ్ చేస్తుందన్నారు.

## బీసీలంతా ఏకమైతేనే రాజ్యాధికారం

**-మేమెంతో మాకంతె వాటా**

**-కౌలు జగన్నాథం విశ్వకర్మల రాష్ట్ర అధ్యక్షుడు**

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**



మేమెంతో మాకు అంతే వాటా 56 శాతం ఉన్నటువంటి బీసీలకు దక్కాల్సిన ఫలాలను కొంత అగ్రకులాలు హస్తగతం చేసుకున్నారని విశ్వకర్మల అధ్యక్షులు కౌలు జగన్నాథం అన్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాలు కూడా పోటీ చేసి గెలిచినప్పుడే మనకు రాజ్యాధికారం వస్తుందని ఈ సందర్భంగా అన్నారు రానున్న ఎన్నికల్లో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు చట్టసభలలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన వాటాను దక్కించుకుంటామని ఈ సందర్భంగా అన్నారు బీసీలలో విశ్వకర్మల పాత్ర ఎంతో గొప్పదని చట్టసభలలో కూడా మాకు కూడా మూడు స్థానాలు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

## రిజర్వేషన్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు తీరని అన్యాయం:

**-భేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06( ప్రజాజ్యోతి):**

తెలంగాణలో బీసీలకు అన్యాయం చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, రిజర్వేషన్లు అందించే విషయంలో ప్రభుత్వాలు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన తప్పుడు తడికగా ఉందని అన్నారు. కుల గణన వెనుకబడిన వర్గాలకు బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తీరని అన్యాయమే జరుగుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేసుకొని దామాషా పద్ధతిన బీసీలకు అందరికీ న్యాయమైన రిజర్వేషన్లు అందేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగితే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని భేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వానికి సూచించారు.

# 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి

**-జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :**



కెపిహెచ్బి కాలనీ 5వ పేస్ లో ప్రభుత్వం ఆసుపత్రికై కేటాయించిన 1.72 ఎకరాల స్థలములో వెంటనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులతో కలిసి ఆసుపత్రికై కేటాయించిన స్థలం వద్దకు ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలియజేస్తూ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తూ ఉన్న సుమారు 4, 5 లక్షల జనాభాకు రోగాలు వస్తే ఆదుకోవడానికి ఆసియాలోనే పెద్ద కాలనీ అని గొప్పగా చెప్పుకునే కెపిహెచ్బి కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. పేద మధ్యతరగతుల ప్రజలకు రోగాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి లేనందున ప్రవేట్ ఆసుపత్రి చికిత్స కై వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, కూకట్ పల్లి నియోజకవర్గం లో భవన నిర్మాణ కార్మికులు, వాచ్మెన్లు, చిరు వ్యాపారస్తులు, చిన్న చిన్న ప్రైవేటు సంస్థలలో పనిచేసుకునేవారు, రిక్షా కార్మికులు, జిహెచ్ఎంసి కార్మికులు, ఇండ్లలో పని చేసుకునేవారు ఉన్నారని వారిని ఆరోగ్యపరంగా ఆదుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యతని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 లో శిలాఫలకం తో శంకుస్థాపన చేసి 9 నెలలలో ఆసుపత్రిని నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి హరీష్ రావు ప్రజలను మభ్యపరిచారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య ధోరణి చేస్తున్నారని, ఈ ఆసుపత్రి స్థలము కబ్జాకి గురి అవుతుందని అన్నారు. పేదలకు కేటాయించిన ఈ ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసినా, ప్రభుత్వం అమ్ముకుంటామన్నా జనసేన పార్టీ ఊరుకోదని ప్రజల తరఫున తాము పోరాడుతామని అన్నారు. అవసరం అయితే నిరాహార దీక్ష చేస్తామని ఈ సమస్యను తాను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్లు డివిజన్, ప్రెసిడెంట్లు, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మంత్రుల ను మర్యాద పూర్వకంగా కలిసిన బోయినపల్లి మార్కెట్ కమిటీ



**-ఫోటోరైటప్ ..**

**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి ధన్యవాదాలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ సభ్యులు .. 602..**

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను కలిసిన మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఆనంద్ బాబు తో సభ్యులు .. 603**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్. 6(ప్రజా జ్యోతి).**

సికింద్రాబాద్ బోయినపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించింది. ఈ నేపధ్యం లో నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ దేవేందర్,సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గ ఇంచార్జి,రాష్ట్ర బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను బోయినపల్లి మార్కెట్ కమిటీ సభ్యులు మంత్రులను మర్యాదపూరకగా కలిస్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మంత్రులతో మాట్లాడుతు.. మార్కెట్ యార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమపై నమ్మకంతో ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తామని మంత్రులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెలతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి వెంకన్న , మార్కెట్ పాలకవర్గం సభ్యులు ప్రభాకర్,సాయిశరత్,సంతు జూలియస్,నల్లోల రాజేందర్, కృష్ణారెడ్డి,దుర్గేష్ గౌడ్,ఆకాశ్ రెడ్డి,,ఎజాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై జగద్గిరిగుట్ట పిఎస్ లో ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నాయకులు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి )**

ఎమ్మెల్సీ, జర్నలిస్టు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) రెడ్డి కులస్తులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న తీరును నిరసిస్తూ గురువారం జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ నరసింహులు తీన్మార్ మల్లన్న పై కేసు బుక్ చేయాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు గుజ్జుల బాబు రెడ్డి, తిరుమల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, ఎస్ లక్ష్మారెడ్డి, కే నరసింహారెడ్డి, అనంతరెడ్డి, పి సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, పున్నారెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కట్కామ్ శ్రీనివాస్ కు 60,000/-, కేతావత్ మంగమ్మ కు 22,500/- ,ఎండి బషీర్ కు 60,000/-ల చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతగానో సహాయపడుతుందని కొనియాడారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన ముందుకు వెళ్తుందాన్నారు..అనంతరం రోజువారి కార్యచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసారు..ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు..నియోజకవర్గం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో ఏ జేమ్స్, అమర్ బాబు, ధరణి, మధు యాదవ్, భరత్, మోతే శీను,



సంజీవ్, టైగర్ రాములు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# “సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

**-మాదిగ జేఏసీ యువజన రాష్ట్ర అధ్యక్షుడు. నక్క మహేష్**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

సుప్రీం కోర్టు గౌరవించి మాదిగల అనుకూలంగా అసెంబ్లీలో స్పందించి వేనువెంటనే మంత్రివర్గ ఉప సంఘం కమిటీని ఏర్పాటుచేసి అనంతరం ఏక సభ్య కమిషన్ వేసి జస్టిస్ డా,షమీమ్ అక్తర్ ద్వారా ఎస్సీ కులాల అభిప్రాయాలని తీసుకోని భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిపి మాదిగల 30సం” ఆకాంక్ష నెరవేర్చి మాదిగలకు 9% రిజర్వేషన్లు మాదిగల పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా,పిడమర్తి రవి మాదిగ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్. మరియు మాదిగ జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నారాయణఖేడ నియోజకవర్గ రైతన్నలకు తీపి కబురు. తీరనున్న లో వోల్టేజ్ సమస్య

**-2000 వేల విద్యుత్ స్తంభాలు మంజూరు**

**-నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి**

**-నూతన విద్యుత్ లైన్, మరమ్మతులకు రూ.4.39 కోట్లు మంజూరు.**

**-శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

కల్హే ర్ . 6. ఫిబ్రవరి టప్రజా జ్యోతి .



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో లో వోల్టేజ్ సమస్య తీరనుందని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ లైన్,విద్యుత్ తీగల మరమ్మతులకు రూ.4.39 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కంగ్టి మండలం దెగులవాడి 11 కెవి సబ్ స్టేషన్ నుండి 11 గ్రామాలకు 42 కిలోమీటర్ల విద్యుత్ లైన్ కు రూ. 23 లక్షలు,కంగ్టి రూరల్ పరిధిలోని 11కెవి సబ్ స్టేషన్ నుండి 32 కిలోమీటర్ల 11 గ్రామాలకు విద్యుత్ లైన్ కు రూ.18 లక్షలు, లో వోల్టేజ్ ఉన్న రాసోల్,పెద్దనాగూర్, తుర్కవడగామ,చౌకన్ పల్లి,బొర్గి, ఎన్కమూరి,చాప్టా కె గ్రామాలకు రూ.18 లక్షలు, నారాయణఖేడ్ మండల పరిధిలోని హనుమంతరావుపేట్ గ్రామంలో 25 కిలో మీటర్ల లైన్ కు రూ.5 లక్షలు, లో వోల్టేజ్ ఉన్న మనూర్ మండలం బోరంచ,బాదల్ గామ,తోర్నల్,ఎన్ జి హుక్రన,బెల్లపూర్,మైకోడ్,పులకుర్తి గ్రామాలకు రూ.21 లక్షలు,నాగల్ గిద్దా మండలం ఇరక్ పల్లి 11 కెవి సబ్ స్టేషన్ నుండి 20 తండాలకు,5 గ్రామాలకు 48 కిలోమీటర్ల లైన్ కు రూ.8 లక్షలు,నాగల్ గిద్దా మండలం పరిధిలో లో వోల్టేజ్ ఉన్న గరిడేగావ్,రామచందర్ తండా, ఎస్గి,శ్యామ తండా,మేఘ నాయక్ తండా,ఫతు నాయక్ తండా,కొండ నాయక్ తండాకు రూ.21 లక్షలు, కల్హేర్ మండలం పరిధిలో లో వోల్టేజ్ ఉన్న కిష్టాపూర్,కల్హేర్ ఎస్సి కాలోని,మాసాన్ పల్లి గ్రామాలకు నూతన లైన్ కు రూ.9 లక్షలు,నారాయణఖేడ్ మండల పరిధిలో లో వోల్టేజ్ ఉన్న ఆనంతసాగర్,నమలిమేట్,తుర్కాపల్లి,గంగాపూర్,చప్టా కె,శేరి తండాకు రూ.18 లక్షలు,నిజాంపేట్ మండలం పరిధిలో లో వోల్టేజ్ ఉన్న ఖానాపూర్ జె,తెట్టకుంటా తండా,ఎనక్ పల్లి తండా,గడ్డ తండా,బల్కంచెల్క తండా,నాగ్ధార్,మొద్దలకుంట తండా,నిజాంపేట్ గ్రామంకు రూ.24 లక్షలు,సిర్గాపూర్ మండలం పరిధిలో లో వోల్టేజ్ ఉన్న కడపల్ ఎస్సి కాలని,గోసాయిపల్లి,పోచపూర్ ఎస్సి కాలని,పొట్ పల్లి,చీమల్ పాడ్,సూర్థ్య తండా,సిర్గాపూర్,పటేల్ తండా, అంతర్గామ తండాకు రూ.27 లక్షలు,కిష్టాపూర్ నుండి కల్హేర్ వరకు 33 కెవి 7 కిలో మీటర్ల లైన్ కు రూ.49.49 లక్షలు,కంగ్టి నుండి తడ్కల్ వరకు 33 కెవి 14 కిలోమీటర్ల లైన్ కు రూ.98 లక్షలు, నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో ఎస్సి,ఎస్టీ,బిసిలకు 2000 స్తంభాలకు గాను రూ.1కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. మనూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభించిగా, సిర్గాపూర్ మండల కేంద్రంలో 132 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా రెండు 33/11 కెవి సబ్ స్టేషన్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలో అది కూడా మంజూరు చేయిస్తామన్నారు.24 గంటలు నాణ్యమైన నిరంతరం విద్యుత్ అందించాలని లక్ష్యంతో ప్రత్యేక నిధులు కేటాయించి విద్యుత్ సమస్యను తీర్చడం జరిగిందన్నారు.

# ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధే ధ్యేయం:

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘం సభ్యులు, మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.... అదే విధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు

# ధారూర్ లో ఆధార్ సేవలు పున ప్రారంభం.

**- తాహసిల్దార్ షాజిదా బేగం.**

**-డిప్యూటీ తాహసిల్దార్ విజయేందర్.**

ధారూర్ ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి)

మండల తాహసిల్దార్ కార్యాలయం పక్కన గల ఆధార్ కేంద్రాన్ని గురువారం నాడు మండల తాహసిల్దార్ షాజిదా బేగం డిప్యూటీ తాహసిల్దార్ విజయేందర్ సందర్శించారు.గత మూడు నాలుగు నెలలుగా మూతపడిన ఆధార్ కేంద్రంలో గల సాంకేతిక సమస్యను ఈడిఏం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు.నూతన ఆధార్ కార్డుకు ఎలాంటి రుసుము లేదు. ఆధార్ కార్డులో ఏవైనా సవరణలు ఉన్న ఎడల వంద రూపాయలు రుసుము గలదు.అని ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 వరకు ఇట్టి ఆధార్ కేంద్రం తెరవబడును అని కావున మండల ప్రజలు నేటి నుండి ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోగలరనిఆధార్ సేవల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిపిన ఎడల,ఆధార్ కేంద్రాన్ని సీజ్ చేయబడునని ఆధార్ కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు.

## వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలిక మృతి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి06( ప్రజా జ్యోతి)**



ప్రైవేట్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం ఫలితంగా ఓ చిన్నారి మృత్యువడిలోకి చేరుకున్న సంఘటన హయత్‌నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి. గురువారం మధ్యాహ్నం 3గంటల సమయంలో హనుమాన్ హిల్స్ పెద్ద అంబర్‌పేట్ హయత్‌నగర్ వద్ద బోబ్బిలోగామ రిత్విక(4) తండ్రి నర్సింహ పెద్ద అంబర్పేటలోని శ్రీ చైతన్య స్కూల్లో ఎల్కేజీ చదువుతోంది.బాలిక స్కూల్ ముగిసిన తర్వాత ప్రయివేట్ వ్యాన్ నెంబర్ (%ూా-18-ు%-1071)లోబయలుదేరి తన ఇంటి దగ్గర వ్యాన్ దిగి వెళుతుండగా ఇంతలో వ్యాన్ డ్రైవర్ కొమ్ము గణేష్(27) చిన్నారి వ్యాధికి వెళుతున్న విషయాన్ని గమనించకుండా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడంతో వ్యాన్ ముందు టైరు బాలిక తలపై నుండి వెళ్లి బాలిక రిత్విక అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే బాలిక మృతదేహాన్నిఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.

## లింగంధనలో నెమలిని ఫారెస్టు అధికారికి అప్పగిస్తున్న రైతులు

**కేశంపేట ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి)**



కేశంపేట మండలం లింగంధనలో గురువారం ఉదయం రైతు రాజమోని శేఖర్ గౌడ్ వ్యవసాయ బావి వద్ద జాతీయ పక్షి నెమలి అనారోగ్యంతో నడవలేని స్థితిలో కనిపించింది. నెమలిని రైతు శేఖర్ గౌడ్ పట్టుకొని ఇంటి వద్దకు తీసుకువచ్చి సింగల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ సహాయంతో ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎండి జాకీర్ హుస్సేన్ గ్రామానికి వచ్చి రైతు వద్ద నుంచి నెమలిని తీసుకువెళ్లారు. నెమలిని ఫారెస్టు అధికారులకు అప్పగించిన రైతును గ్రామస్తులు అభినందించారు.

## PRESS NOTE :-

**`10,11 Feb తేదీల్లో సంగారెడ్డి జిల్లా స్థాయి యువ ఖేల్ క్రీడలు (YUVA KHEL UTHSAV) .**

**సంగారెడ్డి , జనవరి 6 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



నెహ్రూ యువ కేంద్ర - మై భారత్ సంగారెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, సర్దార్ పటేల్ యువజన సంఘం సంయుక్తంగా భారత ప్రభుత్వం, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, షెటిల్ బ్యాడ్మింటన్, క్రీడా పోటీలు (పురుషుల మరియు మహిళా) యూత్ కేటగిరీ అండర్ 14-29%ఎఘుతీం% మాత్రమే , సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం నందు , షెటిల్ బ్యాడ్మింటన్ కలెక్టరేట్ ఇండోర్ స్టేడియం నందు 10, 11 తేదీల్లోనిర్వహించడం జరుగుతుంది, సంఘం అధ్యక్షుడు శేష్వంత్ గౌడ్ , జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మచ్చేందర్ మాట్లాడుతూ, జిల్లా లో ఉన్న కబడ్డీ,వాలీబాల్, బ్యాడ్మింటన్ కి సంభందించినటువంటి క్రీడాకారులు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు మరియు పాల్గొనదల్చుకున్న క్రీడా జట్లు నమోదుకు సంప్రదించాల్సిన నంబరు:- 9985351111 అని వారు తెలిపారు

# పీర్జాదిగూడలో జోరుగా అక్రమ నిర్మాణాలు

- అట్టి నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులే ఆద్యులు
- కార్పొరేషన్ ఆదాయానికి గండి..నిండుగా వారి జేబులు
- స్పెషల్ ఆఫీసర్ అయినా స్పందిస్తారా

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.అనుమతి లేని నిర్మాణాలపై ప్రజలు ఫిర్యాదు చేస్తే ప్రజాప్రతినిధుల ఒత్తిడులు ఉన్నాయని అయిదు సంవత్సరాలు దాటవేత ధోరణితో పబ్బం గడిపిన అదికారులు, పాలకవర్గం పదివి కాలం ముగిశాక కార్పొరేషన్ పరిదిలో భారి షెడ్లు నిర్మిస్తున్న వాటిపై అనేక మార్లు పట్టణ ప్రణాళిక అదికారులకు ఫిర్యాదు చేసిన కనీసం అటువైపు చూడకుండ వ్యవహరిస్తుండడం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిస్తుంది.వీటపై నగర కమీషనర్ కు ఫిర్యాదు చేసిన ఆయన కూడ పట్టనట్లు వ్యవహరిస్తుండడం ఇలాంటి వింత పరిస్థితి రాష్ట్రంలో మరెక్కడా లేదనే చెప్పాలి..స్థానిక ప్రజలు దేనిపైన అయిన ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించాల్సిన భాద్యత కార్పొరేషన్ బాస్ గా కమీషనర్ కర్తవ్యం.రెండవ డివిజన్ ధరణి కాలనీలో పర్మీషన్ లేకుండా భారీ షెడ్డు,ఇరవై డివిజన్ లో మరో భారి షెడ్డు,ఇరవై మూడవ డివిజన్ లో మూడు అంతస్తులతో పాటు పెంట్ హౌస్,పదమూడవ డివిజన్ పరిదిలోని వరంగల్ హైవే కు సెల్లార్ నిర్మాణం,మూడవ డివిజన్ ప్రదాన రహదారిలోని సాయి ఐశ్వర్య కాలనీ మరో సెల్లార్ నిర్మాణం ఇవి కొన్ని మాత్రమే ఇలాంటి నిర్మాణాలు అనేకం. అడిగితే నోటీసులు ఇచ్చాం తదుపరిగా చర్యలు తీసుకుంటాం అనే మాట తప్పా,వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోరు.మరలా కొత్తవి నిర్మించడమే మళ్లీ అవే మాట్లు చెప్పడమే ఈ తతాంగం రోజు వారిగా నడుస్తుందే తప్పా నగరాన్ని ఒక పద్దతిలో నిర్మిస్తారని అనుకోవడం ప్రజల భ్రమగా మిగిలి పోతుంది.రాష్ట్రంలో మున్సివల్ శాఖ సెల్లార్ నిర్మాణాలను నిషేధించింది. అయినా కొంత మంది అధికారులు కాసులకు కక్కుర్తి పడి సెల్లార్ నిర్మాణ పనులకు అనుమతులు ఇస్తున్నట్లు తెలుస్తోంది.అవినీతి అధికారులు అనుమతుల వల్ల గతంలో కురిసిన వర్షాలకు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలో సెల్లార్లు నీట మునిగి ప్రజలు పడిన భాదలు మరువక ముందే మరలా సెల్లార్లకు పర్మీషన్ ఇవ్వడంతో ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్ స్పాందిస్తారా : కార్పొరేషన్లలో పాలక వర్గం పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించిన విషయం అందరికి తెలిసిందే.స్పెషల్ ఆఫీసర్ పాలనలో అయిన చర్యలు ఉంటాయా లేదా అని వేచి చూడాలి.

## జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి







**-జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు**

**-సంగారెడ్డి , జనవరి 6 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=**

ఈ నెల 10 వ తేదీన జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం ఐసీసీ లోని మినీ సమావేశ మందిరంలో ఈ నెల 10 తేదీ న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం -2025 , పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ సందర్భముగా కల్లెక్టర్ మాట్లాడారు .జిల్లాలో 4,05,207 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలనే లక్ష్యంగా అధికారులు కార్యాచరణ రూపొందించాలని అన్నారు . ఫిబ్రవరి 10న కార్యక్రమ ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమం లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు , సంక్షేమ హాస్టళ్లలో డివార్మింగ్ ట్యాబ్లెట్ (Albendazole) పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ వేయాలని సూచించారు . నేషనల్ డి-వార్మింగ్ డే ను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు అన్నింటిలో నూ ఒక నూడల్ అధికారిని (Nodal Officer) నియమించాలని సూచించారు. తెల్లాపూర్ , అమీనాపూర్ , జి హెచ్ ఏం సి లాంటి అర్బన్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య క్యాంపులు ఏర్పాటు చేయడం ద్వారా టాబ్లెట్ అందని పిల్లలందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వలసదారుల పిల్లలు, అనాథ పిల్లలు ఉన్న ప్రాంతాలు, శిబిరాలు, తక్కువ పారిశుద్ధ్య పరిస్థితుల్లో జీవించే సమూహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఫిబ్రవరి 10న ప్రారంభమైన డీ-వార్మింగ్ కార్యక్రమం పూర్తయిన తర్వాత, చివరి విడత ఫాలో-అప్‌గా ఫిబ్రవరి 17న (Mop-up Day) ద్వారా మిగిలిన వారికి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు . మండల స్థాయి,మునిసిపల్ స్థాయిలలో అధికారులు కోఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేసుకోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుణి%బ ణతీ% .గాయత్రీ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా,బి సి సంక్షేమాధికారి జగదీశ్ ,డీఈఓ వెంకటేశ్వర్లు , సంబంధిత శాఖల అధికారులు, వివిధ ఎన్ జి ఓ ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్ల విధుల్లో నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు






-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

-ఎవరికి అప్పగించిన బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి

-ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిడిపిఓ లతో కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి, జనవరి 6 ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపివోలు టీచర్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిడిపివోలు అంగన్వాడీ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణం, టాయిలెట్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి. టాయిలెట్స్ కు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలి ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్ భగీరథ త్రాగునీరు ఇబ్బందులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. కరెంట్ మీటర్ల కనెక్షన్లు ఏర్పాటుకై ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీ తో సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు సూచించారు. అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపిఓలు ప్రతిరోజు విధిగా తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు జిల్లాలో అంగన్వాడీ సూపర్వైజర్లు సిడిపివోలు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇకమీదట అలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని అన్నారు నారాయణఖేడ్ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సంఘటన జిల్లాలో మరి ఎక్కడ జరగకుండా అధికారులు అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . సుదిలాస్తులు ఉన్న భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను సురక్షితమైన భవనాలకు తరలించాలన్నారు. అంగన్వాడి సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్లు కలిసి గ్రామంలో నిర్వహించాల్సిన సమావేశాలు, విధులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఎవరికి అప్పగించని బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సరైన పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పోషణ అభియాన్ టీములను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్ణీత సమయానికి, క్రమం తప్పకుండా తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహించాలని ఈ సమావేశాలకు సూపర్వైజర్లు, సిడిపిఓ స్థాయి అధికారులు క్రమం తప్పకుండా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐసిడిఎస్ సిబ్బంది వారి విధులను బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, డిపిఓ సాయి బాబా, ఈఈ పి ఆర్ జగదీష్, మిషన్ భగీరథ ఈఈ పాప, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని సిడిపివోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

-నేడు జరిగే బస్తీ ఎన్నికలలో పులి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

-ఇంటి యజమానులకు అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి

కూకట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :



పాపి రెడ్డి నగర్ బస్తీలో నేడు జరిగే సంక్షేమ సంఘం ఎన్నికలలో ఇంటి యజమానులందరూ పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందని కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఆధార్, ఓటర్ ఐడి ఏదైనా ఒకటి వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని సూచించారు. సమస్యాత్మక ప్రదేశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి ప్రజాక్షేత్రంలో ప్రధానంగా ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఈ తరుణంలో స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల అభిప్రాయాల మేరకు త్రాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య వంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతుగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని వారు వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికంగా నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకసారి అవకాశం ఇస్తే కాలనీలో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి పాపిరెడ్డి నగర్ కాలనీ అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. గెలిచిన అనంతరం శ్రీ వీరాంజనేయ, శివాలయ ఆవరణలో 320 గజాల కమిటీ హాల్ ను నిర్మించడం, శ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్ని పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల అదృష్టం మేరకు వాటర్ ప్లాంట్ లపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ముఖ్యంగా బస్తీలో ఎదురవుతున్న పార్కింగ్ సమస్యపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మరో మారు ఇంటి యజమానులకు అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదాల నివారణకు 'ట్రాఫిక్ సిగ్నల్-జీబ్రా క్రాసింగ్' ఏర్పాటు చేయండి

-రాష్ట్ర ప్రభుత్వానికి వీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ వల్లం విజ్ఞప్తి

ముషీరాబాద్, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :



బోయిన్పల్లిలోని ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ దగ్గర జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని వీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ వల్లం గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై త్వరలో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ లను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఉదయం, వందలాది మంది పిల్లలు, ఉద్యోగస్థులు ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ నుండి అవతలి వైపుకు రోడ్డు దాటుతున్నారని, కానీ ఇక్కడ జీబ్రా క్రాసింగ్ లేకపోవడంతో వేగంగా వెళ్లే వాహనాల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు, ఉద్యోగస్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం వల్ల గణనీయంగా ప్రమాదాలు తగ్గి, పాదచారులకు సురక్షితమైన వాతావరణం లభిస్తుందన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



యాచారం, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):

మేడిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన గడ్డం రాములు కుటుంబాన్ని గురువారం దశదినకర్మ సందర్భంగా ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నాయకులు కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడారు. రాములు అకాల మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు. కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం దురదృష్టం అన్నారు. కుటుంబానికి భవిష్యత్తులో మరింత సహకారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేలా ఎంఆర్ఆర్ యువసేన ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్ కుమార్, మాజీ వార్డు సభ్యులు దెంది కీర్తి మధుకర్ రెడ్డి, కందుకూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన

**-జిల్లా సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్**



**కల్హే ర్. 6. ఫిబ్రవరి ప్రజా జ్యోతి..**

తెలంగాణ నర్సింగ్ అఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్ఓఏ) క్యాలెండర్ ను సంగారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్,టీఎన్ఓఏ జిల్లా అధ్యక్షురాలు ఏ.లక్ష్మి,వైస్ ప్రెసిడెంట్ కె. సుమలత,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి ఇమ్రాన్ అలీ కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ఎంఓ ఆంజనేయులు,ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ సందీప్, మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ స్నేహ జిగిషా,అడిషనల్ డైరెక్టర్ విజయ శాంతి, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ,టీఎన్ఓఏ కార్యదర్శి ఆర్.నాగేందర్,సహాయ కార్యదర్శి ఆర్.సురేష్,కోశాధికారి ఎం. సంగ్రామ్,సోషల్ మీడియా ఎ.గోపాల్,ఈసీ సభ్యులు కె.జ్యోతి,ఎం.డి షఫీ, పి.సుధాకర్ రెడ్డి, పిజి. మన్మోహన్, సిహెచ్ నరేష్. జిల్లాలోని ప్రతి మండలానికి చెందిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**-అధ్యక్ష అభ్యర్థి చంద్ర రెడ్డి విజ్ఞప్తి**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నేడు ( శుక్రవారం) జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బస్తీకి చెందిన ఇంటి యజమానులందరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ , డ్రైవింగ్ లైసెన్స్ ,ఓటర్ ఐడి )ఏదైనా ఒకటి వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని చంద్రారెడ్డి సూచించారు. ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని బస్తి వాసులకు చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పేదలకు సీఎం సహాయనిది భరోసా





**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయని చెక్కుల పంపిణీ**

**చేవెళ్ల ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి):**

పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసా కల్పిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మొయినాబాద్ మండలాలకు చెందిన సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 11 లక్షల 60 వేల రూపాయలు విలువగల 24 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం సహాయనిది పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా అని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో పేద ప్రజలకు సీఎం సహా నిధి అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాములు, ఏఎంసీ డైరెక్టర్ జనార్ధన్, నరేందర్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**- ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**

**చేవెళ్ల ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి):**



గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు.చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో ఎన్అర్జీఎస్, ఎస్డీఎఫ్ నిధులతో గురువారం సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ముడిమ్యాల గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామంలోని అవసరం ఉన్న కాలనీలో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులు నిర్మిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చొరవతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువల కోసం ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాజ్ కుమార్, బూర్ల సాయినాథ్, జంగారెడ్డి, వాజిద్, శ్రీశైలం, ఖాజా మోహినుదీన్, బ్యాగరి జనార్దన్, మల్గాని మహేదర్, మల్గాని సత్యం, శంకర్ గౌడ్, అనీఫ్, వంగ శ్రీధర్ రెడ్డి, మాధవరెడ్డి, ఉరడి రాములు, జి. శ్రీనివాస్,పి. లక్ష్మయ్య, వై రాంచదయ్య, ఈ. రామచంద్రయ్య, యాదయ్య, శివకుమార్, మహేందర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం యువకుడి తీవ్ర గాయాలు జిల్లా ఆసుపత్రికి తరలింపు...

**కల్హే ర్. 6. ఫిబ్రవరి టప్రజాజ్యోతి..**





సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండల కేంద్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది నారాయణఖేడ్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. బాచుపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి ధ్యానల్ ట 28.ఊ పని నిమిత్తం నారాయణఖేడ్ నుంచి తన సొంత గ్రామమైన బాచేపల్లి వస్తున్న సందర్భముగా నిజాంపేట దగ్గరలో జాతీయ రహదారి 1 61 వద్ద ఎదురుగా వస్తున్న పాల ట్యాంకర్ ఢీ కొట్టడం వలన ప్రమాదం సంభవించింది.తీవ్ర గాయాలు పాలైన శత్ర గాత్రునికి స్థానికులు అందించిన సమాచారం మేరకు నారాయణఖేడ్ పట్నానికి చెందిన పోలీసు అధికారి ఏ.ఎస్.ఐ. భూమయ్య. గాయపడిన వ్యక్తికి నారాయణఖేడ్ లోని ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. తీవ్ర రక్తస్రావం మరియు తీవ్ర గాయాలు ఉండడం వలన సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తు చేసుకొని సంఘటన పై దర్యాప్తు చేస్తున్నారు

# తీన్మార్ మల్లన్నపై ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

-చేసిన రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట జనార్ధన్ రెడ్డి

-ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మతాల మధ్య చిచ్చు

-రాష్ట్రంలో శాంతి భద్రతలు, మత కల్లోలాలు సృష్టించే కుట్ర

ఘట్కేసర్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సిఐ పరుశురాంకు ఫిర్యాదు అందచేశారు. ఈ సందర్భంగా కట్ట జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీసీ బహిరంగ సభలో రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు అసభ్యకరమైన పదజాలముతో దూషిస్తూ తప్పుడు ఆరోపణలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రెడ్డి కులాన్ని బూతు మాటలు తిడుతూ రెడ్డి ప్రజలను కించపరుస్తూ అవహేళన చేసి అసభ్యకర పదజాలంతో రెడ్డిల మనోభావాలను దెబ్బతీశాడని అన్నారు. తన ఆవేశ ప్రసంగం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ దేశాలలో ఉన్న రెడ్డి సామాజిక ప్రజలు ఒక్కసారిగా మానసికంగా ఆందోళనకు గురయ్యారని, రెడ్డి కులాన్ని దూషించడమే కాకుండా ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కుల మతాల మధ్య చిచ్చు పెట్టి శాంతి భద్రతలు, మత కల్లోలాలు సృష్టించే విధంగా ప్రస్తావిస్తున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రధాన



కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గడీల సంజీవ రెడ్డి, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, కోశాధికారి ఆల్వా జైపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గడీల రామచంద్ర రెడ్డి, దొంతూరు పురుషోత్తం రెడ్డి, బొక్క సంజీవరెడ్డి,సింగిరెడ్డి రాంరెడ్డి, చందుపట్ల ధర్మరెడ్డి, రేసు లక్ష్మ రెడ్డి, కొంతం రాంరెడ్డి, కొంతం అంజి రెడ్డి, కొమ్మిడి రాజేశ్వర్ రెడ్డి, కందకట్ల మాధవ్ రెడ్డి, బొక్క సత్తి రెడ్డి, బొక్క మధుసూధర్ రెడ్డి, బొక్క సుదర్శన్ రెడ్డి, కొమ్మిడి రాంరెడ్డి, చందుపట్ల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణలోనే అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన కిసాన్ అగ్రి షో

- హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ వేదికగా 3వ ఎడిషన్ సర్వం సిద్ధం
- ప్రారంభించనున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఫిబ్రవరి 7 నుంచి 9వరకు కొనసాగనున్న అగ్రి ఎక్స్ పో
- 30వేలకు పైగా సందర్శకులు, రైతులు వస్తారని అంచనా

సోమాజిగూడ,ఫిబ్రవరి6(ప్రజాజ్యోతి)

: వ్యవసాయ రంగానికి చెందిన నిపుణులు, మార్గదర్శకులు, రైతులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి షో 2025 ప్రదర్శనకు సిద్ధంగా ఉందని సోమాజిగూడ లో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన కిసాన్ అగ్రి షో 2025ను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కిసాన్ అగ్రి షో-2025 3వ ఎడిషన్ ఫిబ్రవరి 7 నుండి 9 వ వరకు హైదరాబాద్లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతుంది. ఈ ప్రదర్శన 12,000 చదరపు మీటర్ల భారీ ప్రాంగణ విస్తీర్ణంలో మూడు రోజుల పాటు దాదాపు 150 కంపెనీలకు పైగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాయి. వ్యవసాయంలో తాజా ఉత్పత్తులు, వినూత్న ఆవిష్కరణలు ఇక్కడ ప్రదర్శించబడతాయి. హైదరాబాద్లో కిసాన్ వ్యవసాయ ప్రదర్శన మొదటి రెండు ఎడిషన్లు విజయవంతంగా ముగిసిన తర్వాత, మూడవ ఎడిషన్కు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి 30,000 మందికి పైగా సందర్శకులు వస్తారని భావిస్తున్నామని తెలిపారు.



ఇందులో వ్యవసాయం, ఉద్యానవన శాఖ, ఇతర విభాగాలు పాల్గొంటున్నాయని, వారు రైతులకు అత్యుత్తమమైన, ప్రయోజనకరమైన విధానాలు, పథకాలను ప్రదర్శిస్తారని తెలిపారు. కిసాన్ హైదరాబాద్ 2025 ప్రదర్శనకారులు తమ వినూత్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించడానికి ఒక డైనమిక్ వేదికను అందిస్తుందని, ఈ ప్రయత్నం పరిశ్రమలోని అధునాతన పరిణామాలను పంచుకోవడానికి, చర్చించడానికి వీలుగా వాతావరణాన్ని సృష్టిస్తుందని హామీ ఇస్తుందన్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా స్థానిక ప్రగతిశీల, ఉత్తమ రైతులు సమావేశమవుతారని భావిస్తున్నట్లు తెలిపారు. ఇది నెట్వర్కింగ్ తో పాటు వ్యవసాయ రంగంలోని విజ్ఞాన మార్పిడికి ప్రధాన వేదికగా మారనుందన్నారు. కిసాన్ ప్రదర్శనలో వ్యవసాయ యంత్రాలు, నీరు-నీటిపారుదల, ప్లాస్టికల్చర్, సురక్షిత సాగు, వ్యవసాయంలో సాంకేతికత, కాంట్రాక్ట్ వ్యవసాయం వంటి వాటిపై దృష్టి పెడుతుందని, ఈ ప్రదర్శన రైతులకు వారి ఆసక్తి ఉన్న విషయాలను ప్రోత్సహించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.

# "సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

-మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడపర్తి రవి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



సుప్రీం కోర్టు గౌరవించి మాదిగల అనుకూలంగా అసెంబ్లీలో స్పందించి వేనువెంటనే మంత్రివర్గ ఉప సంఘం కమిటీని ఏర్పాటుచేసి అనంతరం ఏక సభ్య కమిషన్ వేసి జస్టిస్ డా,షమీమ్ అక్తర్ ద్వారా ఎస్సీ కులాల అభిప్రాయాలని తీసుకోని భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిపి మాదిగల 30సం" ఆకాంక్ష నెరవేర్చి మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు మాదిగల పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా,పిడమర్తి రవి మాదిగ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్. మరియు మాదిగ జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పత్రికా ప్రకటన



TGO హైదరాబాద్ జిల్లా డైరీ-2025

ఈరోజు అనగా తేదీ:06-02-2025 న, తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ మండలి సెక్రటరీ గౌరవనీయులైన శ్రీ జుతీ.ఎ.పుల్లయ్య గారి చేతులమీదుగా, TGO హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ వీ.దీ.కృష్ణ యాదవ్, సెక్రటరీ ఖాదర్, జుజ సభ్యుడు శ్రవన్ కుమార్ మరియు పలువురు ప్రముఖుల సమక్షంలో అధికారికంగా ఎస్.బి.టి.ఇ.టి. కార్యాలయంలో విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా TGO హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ వీ.దీ. కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ, ఇది సాంకేతిక విద్యా రంగంలోని విద్యార్థులు, నిపుణులు మరియు అధ్యాపకులకు సమగ్ర మార్గదర్శిగా ఉపయోగపడేలా రూపొందించబడినదని, ఈ సంవత్సరం ఎడిషన్ అకడమిక్ మరియు ప్రొఫెషనల్ ల్యాండ్స్కేప్ను గణనీయంగా ప్రభావితం చేస్తుందని, అమూల్యమైన వనరులు, అభ్యాసం మరియు అభివృద్ధికి నిర్మాణాత్మక విధానాన్ని అందిస్తుందని అభివర్ణించారు.ఈ వేడుకలో పాల్గొన్న ఎస్.బి.టి.ఇ.టి. ఉన్నత స్థాయి అధికారులకు మరియు వారి బృందానికి, TGO హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ వీ.దీ. కృష్ణ యాదవ్ మరియు సెక్రటరీ ఖాదర్ గారు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# పాపిరెడ్డి గూడ లో వ్యక్తి ఆత్మహత్య

ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడెంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగలి జంగయ్య వయసు 45 వృత్తి బిసి వెల్ఫేర్ హాస్టల్ లో వంట మనిషిగా పనిచేసేవాడు అయితే ఇతనికి గత కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతూ ఉండేవాడు ఎన్నిసార్లు హాస్పిటల్లో చూయించుకున్న తగ్గకపోవడంతో మనస్తాపాన్ని గురై 5 తారీఖు రోజున రాత్రి 9:30 గంటల సమయంలో ఇంటిలో ఎవరు లేని సమయం చూసుకొని ఉరి వేసుకొని చనిపోయాడని జంగయ్య కుమారుడైన శ్రీనాథ్ తెలిపారు మరణించిన తండ్రి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు ఈటి విషయము పై మాకు ఎలాంటి అనుమానాలు లేవని కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సీఐ నరహరి తెలిపారు

# గ్రామపంచాయతీ రికార్డులు సీజ్



ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామపంచాయతీలోని ప్లాట్ల లేఅవుట్ల పై గురువారం షాద్నగర్ డి ఎల్ పి ఓ మల్లారెడ్డి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు గ్రామపంచాయతీలో ఎలాంటి అక్రమ లేఅవుట్లు చేయకూడదని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిష్టయ్య తోపాటు వీఆర్ఏలు పాల్గొన్నారు పాల్గొన్నారు

## మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కి మమ్మద్ ఖాజా మొయిజుద్దిన్ శుభాకాంక్షలు తెలియజేసిన బండ్లగూడ శ్రీధర్



మొయినాబాద్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ గా మమ్మద్ ఖాజా మొయిజుద్దిన్ బాధ్యతలు చేపట్టారు. గురువారం ఉదయం అజీజ్ నగర్ గ్రామానికి చెందిన నాయకులు మున్సిపల్ కమిషనర్ కి శు భాకాంక్షలు తెలియజేశారు, అజీజ్ నగర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంని మున్సిపాలిటీ కార్యాలయం, ఏర్పాటు చేశారు, మున్సిపాలిటీ కార్యాలయంలోకి వెళ్లి పుష్పగుచ్చం, శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు , తెలిపారు, అజీజ్ నగర్ గ్రామానికి చెందిన బండ్లగూడ శ్రీధర్, నాగిరెడ్డి గూడ చిరంజీవి, ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.ద

## బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. వ్యక్తి మృతి

యాచారం, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):

ఓ యువకుడు ఉదయమే స్వగ్రామానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం మృత్యువై కబళించింది. గురువారం యాచారం ఠాణా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 7 గంటల సమయంలో దేవరోని తండా నల్గొండ జిల్లాకు చెందిన సంతోష్ బైకు పై తన స్వగ్రామానికి బయలుదేరుతున్నాడు. ఈ క్రమంలో సంతోష్ మండల కార్యాలయ సమీపానికి చేరుకోగానే అంతలోనే ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు బైకును ఢీకొంది. దీంతో సంతోష్ కు తీవ్ర గాయాలవ్వడంతో వెంటనే అంబులెన్స్ ద్వారా మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే సంతోష్ మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## ఆటలలో గెలుపొందిన బాలలకు బహుమతులు ప్రధానం

- మసుల ఆంజనేయులు



తాడ్వాయి ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి

చిట్యాల గ్రామంలో చదువుతోపాటు క్రీడలలో కూడా తగ్గేదేలే అని నిరూపించిన బాలలు. గ్రామంలో యువతతో పాటు బాలలకు కూడా క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటలలో గెలుపొందిన బాలలకు బహుమతులు ప్రధానం చేసిన మాసుల ఆంజనేయులు. బాలలలో ఫస్ట్ ప్రైజ్ ,సెకండ్ ప్రైజ్ బహుమతులను పిల్లలకు అందజేశారు. యువతతో పాటు బాలలు కూడా నేటి నుండే క్రీడలలో ప్రావీణ్యం సాధించాలని ఆంజనేయులు తెలిపారు.

## బిల్డర్ జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యం ముగ్గురు ప్రాణాలు బలి

-డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి



మన్సూరాబాద్ డివిజన్ చంద్రపురి కాలనీలో సెల్లార్ త్రవ్వకాలలో కూలిన గొడవలను నిన్న జరిగిన సంఘటనలో ఖమ్మం జిల్లాకు చెందిన కూలి పని చేసుకోవడానికి వచ్చిన వారు సెల్లార్ లో పనిచేస్తుండగా హఠాత్తుగా సెల్లార్ పక్కనే ఉన్న గోడ మరియు బేస్మెంట్ గ్రెనేట్ రాళ్లు అక్కడ పని చేస్తున్న వారిపై పడడంతో అక్కడికక్కడే ముగ్గురి ప్రాణాలు కూలిపోవడం చాలా బాధాకరం అని వారికి న్యాయం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా అన్నారు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అక్కడికి వెళ్లడం జరిగింది. కానీ ఇంతవరకు సెల్లార్ కు సంబంధిత బిల్డర్లు కాని త్రవ్వకాలకు సంబంధించిన వ్యక్తులు ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు. సెల్లార్ త్రవ్వకాల ఎలాంటి సెట్ బాక్ లేకుండా జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా నిర్మిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదేవిధంగా చనిపోయిన పేద కుటుంబాలకు 25 లక్షలు బిల్డర్ ఇవ్వాలని మరియు మేయర్ కూడా చనిపోయిన ఒక్కొక్క వ్యక్తికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న అన్నారు. సెల్లార్ త్రవ్వకాల వల్ల పేద ప్రజల ప్రాణాలు బలిగొన్నదని తగిన జాగ్రత్తలు తీసుకొని బిల్డర్లు తమ నిర్మాణాలను చేపట్టాలని. అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు కూడా ఇలాంటి సెల్లార్ పై అనుక్షణం తగిన జాగ్రత్తలు సూచనలు చేపట్టి సరైన అనుమతులు ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ సభ్యులు వెంకటరెడ్డి,సోమిరెడ్డి,బాపిరెడ్డి రాజ్కుర్ రెడ్డి మరయు బీజేపీ డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి,రమేష్ చారి, పాతూరి శ్రీధర్ గౌడ్ పారంద సాయి.తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఏసిపి కెపివి రాజు
- ఆన్లైన్ గేమ్స్, డ్రగ్స్ ఇతర వ్యసనాలపై అవగాహన

యాచారం, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):



అమాయక ప్రజల్ని మభ్యపెట్టి మాయ చేసే సైబర్ కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసిపి కెపివి రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో తాడిపర్తి లో ప్రజలకు సైబర్ నేరాల పట్ల, డ్రగ్స్ నియంత్రణ పట్ల విస్తృతంగా అవగాహన కల్పించారు. మొదట వీటన్నిటి పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసిపి ప్రజలతో మాట్లాడారు. బరితెగించిన సైబర్ నేరగాళ్లతో క్రమంగా రోజురోజుకీ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రధానంగా సోషల్ మీడియాలో వచ్చే యాడ్స్ చూసి మోసపోవద్దని అన్నారు. గుర్తు తెలియని వారు ఫోన్ చేస్తే లేపొద్దని వారు పంపించే లింకులు ఓపెన్ చేయొద్దని సూచించారు. మొబైల్ ఫోన్లకు గుర్తు తెలియని నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. ఇక ఆన్లైన్ గేమ్లు యువతను పెడదారి పట్టిస్తున్నాయని ఆన్లైన్ గేమ్స్ వ్యసనంతో యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండాలన్నారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా తరలిస్తున్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. ప్రజలకు ఏ సమస్యలు తలెత్తిన పోలీసు శాఖ అండగా నిలుస్తోందని ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డితోపాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మేమెంతో మాకంతే వాటా

-బీసీల రాజ్యాధికారం కోసంమే మాపోరాటం

-కటకం నరసింహారావు మన ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



నాగోల్ లోని బండ్లగూడ పరిధిలో జరిగే వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మన ఆలోచన ప్రధానకార్యాలయ%శీ%లో, మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన పద్మశాలికులస్తులఆత్మీయసమ్మేళనంలో సభా అధ్యక్షులు, తడక యాదగిరి నర్సింగరావు మాట్లాడుతూ బీసీలు అంతా ఏకమైతేనే రాజ్యాధికారం సాధించవచ్చని ఈ సందర్భంగా అన్నారు బీసీలకు దక్కాల్సిన ఫలాలు అగ్రకులాలు అస్తగతం చేసుకుంటున్నాయి అని అన్నారు రాజ్యాధికారం రావాలంటే స్థానిక సంస్థలలో గ్రామస్థాయిలలో మున్సిపాలిటీలలో జనరల్ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించినప్పుడు బీసీలకు రాజ్యాధికారం సులువు అవుతుంది అని ఈ సందర్భంగా అన్నారు సబ్బండ కులాల ఐక్యతే బీసీల రాజ్యాధికారం అని అన్నారు 56 శాతం ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వని అగ్రకులాల ప్రధాన పార్టీలు రానున్న ఎన్నికలలో తగిన మూల్యం చెందక తప్పదని బీసీ వర్గాలు తెలియజేశాయి ఈ కార్యక్రమంలో నక్క కాశినాథ్ సిలివేరు కాశినాథ్, దొంత ఆనందం , గాజుల శ్రీహరి , బాసబత్తిని రాజేశం , పెండం లక్ష్మణ్ , సీనియర్ అడ్వకేట్ బూర శంకర్ , డాక్టర్ గుర్రం నర్సింహా నేత , తీరాందాస్ యాదగిరేంద్ర , ఏలే పురేందర్ , గుండేటి శ్రీధర్ , మాకా సత్యనారాయణ వడ్డేపల్లి శ్రీధర్ వడ్డేపల్లి రామకృష్ణ , చెరుకు స్వామి కోమటి సత్యనారాయణ, పుట్ట పాండురంగయ్య , చిక్క చందు గారు, కటకం సుభాష్ , శేఖర్ (ప్రజాశక్తి) బాలెన్ నరసింహ గారు, ప్రేమ్ సాగర్ , బిక్కు శ్రీనివాస్ , మరియు పద్మశాలి కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులకు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





**-స్పీడ్ నియంత్రణ కొరకు స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశం**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై మఖ్తల్ సిఐ చంద్రశేఖర్,ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి,ఏఈ ఆర్ అండ్ బి అభిషేక్ రెడ్డి,కాంట్రాక్టర్ మధు వర్మ లతో కలిసి జక్లేర్ చౌరస్తా నుండి కాచ్ వార్ గ్రామ రోడ్డు, మంథన్ గోడ్ క్రాస్ రోడ్,దండు క్రాస్ రోడ్, నల్లజానమ్మ టెంపుల్, మఖ్తల్ బస్టాండ్ చౌరస్తా, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయం క్రాస్ రోడ్,దాసరపల్లి క్రాస్ రోడ్ వరకు మొత్తం రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాస్ ను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పార్ట్స్ ని,రోడ్డు మలుపుల దగ్గర, క్రాస్ రోడ్స్ వద్ద, గ్రామాల నుండి ప్రధాన రహదారికి కలిసే చోట ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిఐ చంద్ర శేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు ఎస్పీ గారికి తెలిపారు. నేషనల్ హైవే మరికల్ నుండి కృష్ణ 54 కిలోమీటర్ల వరకు గ్రామాల నుండి ప్రధాన రహదారిపైకి వచ్చే ప్రతి రోడ్డు మార్గాన స్పీడ్ బ్రేకర్లు లేని చోట వేయించాలని, వాటికి వైట్ పెయింట్ తో కలర్స్ వేయించాలని ఎస్పీ గారు సూచించారు. నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రధాన చౌరస్తాల్లో బ్యారికేట్స్ ఏర్పాటు చేయాలని, స్పీడ్ నియంత్రణ కొరకు స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని, మలుపుల దగ్గర రేడియం స్టిక్కర్స్ తో బోర్డ్స్ వేయించాలని హైవే అధికారులకు తెలిపారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిచి ఉండడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హైవే పెట్రోల్ వాహనాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని మిగతా వాహనాలకు ఏలాంటి ఆటంకాలు లేకుండా విజిబుల్ పోలీసింగ్ గా ఉండి విధులు నిర్వర్తించాలని పోలీసులకు తెలిపారు. వాహనాల వేగ నియంత్రణ కొరకు 80 కిలోమీటర్ స్పీడ్ దాటితే చలన్స్ విధించాలని, వాహనదారులకు కనిపించే విధంగా ఇంకా కొన్ని స్పీడ్ నియంత్రణ సూచికలు అవసరమైన చోట వేయించాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల కంటే ఈ సారి ఏకువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజలకు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రజలు క్రింది నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. రహదారులపై వాహన దారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సైన్ బోడ్స్ ను గమనిస్తూ వెళ్లాలి, ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని,రహదారి పైకి వెళ్లే సమయంలో, రోడ్డు క్రాస్ చేసే సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని,చిన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదని,మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని,మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని,ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసే సమయంలో వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని తెలిపారు,త్రిబుల్ రైడింగ్ లో వాహనలు వాహనాలు నడపరాదు, రష్ డ్రైవింగ్ చేయరాదు అని జిల్లాలో ప్రజలందరూ పై నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఏ ఈ ఆర్ & బి అభిషేక్ రెడ్డి, ప్రధాన రోడ్డు కాంట్రాక్టర్ మధువర్మ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలు ప్రాథమిక విద్యకు పునాదులు





**-ప్రతీ చిన్నారి అంగన్వాడీ కివచ్చేలా చర్యలు చెపట్టాలి**

**-అంగన్వాడి కేంద్రం తనిఖీలో కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి

అంగన్వాడీలు ప్రాథమిక విద్యకు పునాదులని, ప్రతి చిన్నారి అంగనవాడి కేంద్రానికి వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆకస్మికంగా తనఖీ చేసి అంగన్వాడి లో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, గుడ్లు,సన్న బియ్యం నాణ్యతను పరిశీలించి బియ్యంలో ఏమైనా పురుగులు ఉన్నాయా, సరఫరా చేసే సన్న బియ్యం గుణాత్మకంగా ఉందా అనే విషయాన్ని టీచర్ ను అడిగి తెల్సుకున్నారు. సరుకులు సరఫరా చేసే నిత్యావసర నిర్వహణలో పెరుగుదల పెంచేలా చర్యలు తీసుకోవాలని,గుడ్ల పరిణామం చిన్నగా ఉంటే వాటిని తీసుకోవద్దని, గుడ్ల నాణ్యత పై పూర్తిస్థాయి జాగ్రత్తలు పాటిస్తూ పిల్లలకు అందించే ఆహార పదార్థాలు పోషకాహార విలువలు కలిగి ఉండేలా చూడాలని సరఫరా చేసే వస్తువు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రతి రోజు అధికారులు తనఫీలు చేయాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చర్యలు చెపట్టి తల్లిదండ్రులకు హాజరు ప్రాముఖ్యతను వివరించి,చిన్నారులు అంగన్వాడికి వచ్చేలా ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని,పిల్లలకు సరైన ప్రాథమిక విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,అంగన్వాడీలో విద్యార్థుల కోసం అభ్యాస కార్యక్రమాలను రూపొందించి వారిలో ఆసక్తిని పెంచేలా పిల్లలు ఏబిసిడి లను,చిత్రాలను గుర్తించడం తెలుగు మరియు ఆంగ్ల గేయాలను ఆలపించడం వంటి విద్య నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు.

# దళితులకు ఉచితంగా బోర్ డ్రిల్లింగ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి06**



: నారాయణపేట జిల్లాలో దళితుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం పని చేస్తున్నదని ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్ అన్నారు.ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గత ప్రభుత్వం భూమిలేని 50 మంది దళితులకు అందజేసిన 150 ఎకరాల్లో ఉచిత బోర్లు డ్రిల్ చేసే కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం చేపట్టింది. ఇద్దరు రైతులకు కలిసి ఒకటి చొప్పున మొత్తం 23 బోర్లను జిల్లా ఎస్సీ కార్పోరేషన్ అధికారులు దగ్గరుండి డ్రిల్ చేస్తుండగా ఆనంద్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటికి గాను ప్రభుత్వం రూ.19 లక్షలను మంజూరు చేసింది.ఇవి కేవలం బోర్ల డ్రిల్లిం గ్కు మాత్రమే వెచ్చిస్తున్నారు.తర్వాత విద్యుత్ శాఖ ద్వారా అంచనాలు వేయించి విద్యుత్ సరఫరా,మోటార్లు అందజే యనున్నట్లు పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్సీ కార్పోరే షన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ వెల్లడించారు.ఈ కార్యక్రమం లో రమాదేవి. జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి,బి.అశోక్ బాబు,నరేష్. ప్రదీప్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 10వ,తరగతి పరీక్ష కీలకం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు**



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి**

విద్యార్థులకు 10వ, తరగతి పరీక్ష ఎంతో కీలకమని మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దముద్దునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 10వ,తరగతి విద్యార్థుల కోరిక మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ వేనేపల్లి రమణారావు విద్యార్థులకు ఉచితంగా బోర్డు ఎగ్జామ్స్ సన్నద్ధత కొరకు 15,000 వేల రూ. విలువ గల మెటీరియల్ ను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మంచి సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలని,మంచి మార్కులు సాధించి చదువుకున్న పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణయ్య,మాజీ సర్పంచ్ స్వామి,సురభి శ్రీకాంత్ రావు,భగవంతు గౌడ్,వేనేపల్లి గోపాల్ రావు,పులి ఈశ్వర్,కొత్త భరత్ కుమార్,మాధవ్, కోదండం,బోయ రాముడు,లగిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్, ఎంపీడీవో



(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 6/ 2025/

కృష్ణా మండల పరిధిలోని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీచేసిన తాసిల్దార్ బి వెంకటేష్, ఎంపీడీవో జానయ్య మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం, పౌష్టికాహారం, అందించాలని, తాసిల్దార్,ఎంపీడీవో జానయ్య తెలిపారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనాన్నిలో పురుగులు రాళ్లు లేకుండాగా, భోజనం రుచిగా వ%శీ%డాలని పేర్కొన్నారు. స్వచ్ఛమైన వంట పాత్ర లను ఉపయోగించాలని తెలిపారు. ఆహార పదార్థాలు కూరగాయలు, ప్రతి రోజు వ%శీ%దే మధ్యాహ్నం భోజనం, త్రాగే మంచినీటి సౌకర్యల గురించి తెలియజేశారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు బృంగి ఆసుపత్రి యజమాన్యం ఆర్థిక సాయం



కల్వకుర్తి, ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి ) :

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన శ్యాంపూరి గణేష్ కుటుంబ సభ్యులకు బృంగి ఆసుపత్రి యజమాన్యం ఆర్థిక సాయం అందజేశారు.గురువారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలోని మృతుడి భార్య శివలీలకు బృంగి ఆసుపత్రి యజమాన్యం రూ : 2,50,000, ఆసుపత్రి సిబ్బంది రూ: 80,000 ఆర్థిక సాయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అందరితో కలిసి ఉండే శ్యాంపూరి గణేష్ మృతి చెందడం తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో బృంగి ఆసుపత్రి యజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 06:



అలంపూర్ నియోజకవర్గం కర్నూలు నుండి గద్వాల కి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను 6వ తేదీన తెల్లవారుజామున 4,గంటల సమయంలో టి ఎస్ 06 యు ఈ 2229 నెంబర్ టిప్పర్ గల డ్రైవర్ మహేష్ జానంపల్లి గ్రామవాసి అను వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ సుధాకర్ తెలపడం జరిగింది.

# క్యాన్సర్ పై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలి





-జిల్లా ఆసుపత్రిలో ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు

-మొదటి దశలోనే క్యాన్సర్ ను గుర్తించాలి

-దీర్ఘకాల వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

-లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.సబిత

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి

క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేయాలని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.సబితా అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం న్యాయ సేవ అధికార సంస్థఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన సదస్సు లో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.సబిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రతి ఆరు నెలలకొకసారి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని,ముఖ్యంగా మహిళలు గర్భాశయ,బెస్ట్ క్యాన్సర్ పరీక్షలు విరివిగా చేయించుకోవాలని క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తిస్తే త్వరగా నయం చేసుకో వచ్చని,మూడు నాలుగు దశలలో గుర్తిస్తే ఇబ్బంది ఉంటుందన్నారు.క్యాన్సర్ కు సంబంధించిన ప్రథమ చికిత్స జిల్లా ఆసుపత్రిలో ఉచితంగా చేయబడుతుందని,క్యాన్సర్ పై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు గ్రామాల్లో,పట్టణాల్లో సభల ద్వార ప్రజల్లో అవగాహనా కల్పించాలని,జిల్లా ఆసుపత్రి లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని,ప్రజలు ఈ అవకాశాన్ని నియోగించుకోవాలన్నారు.గత సంవత్సరం 20,538 పరీక్షలు నిర్వహిస్తే అందులో 474 పాజిటివ్ గా వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్,ఆర్ఎంఓ అబ్దుల్ అజీమ్,డిప్యూటీ డిఎంహెచ్వో వెంకట దాస్,కృష్ణమోహన్,న్యాయవాదులు,కోర్ట్ సిబ్బంది ఎం.కేశవరెడ్డి.రాజు,బాలరాజు,వంశీ పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించాలి






-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి

వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 9 మరియు 11 తరగతుల్లో ప్రవేశానికి గాను శనివారం నిర్వహించే పరీక్షను సజావుగా నిర్వహించాలని పరీక్ష ఇంచార్జ్ వి.భాస్కరాచారి అన్నారు.పరీక్షసెంటర్ సూపరింటెండెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాస్కరాచారి మాట్లాడుతూ 9,11 తరగతిలో ఖాళీ సీట్ల కొరకు సీబీఎస్ఈ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా నుండి హాజరయ్యే విద్యార్థులకు నిర్వహించే ఈ పరీక్షలకు నాగర్కర్నూల్,కొల్లాపూర్,కల్వకుర్తి, అచ్చంపేట,వట్టెం నవోదయ పాఠశాలలలో మొత్తం 20 సెంటర్లలో నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో రమేష్ కుమార్ ప్రసంగిస్తూ ప్రతిష్టాత్మక నవోదయ ప్రవేశ పరీక్షను జాగ్రత్తగా పకడ్బందీగా నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యం అలసత్వాన్ని సహించబోమన్నారు ప్రిన్సిపాల్ విభాస్కర్ కుమార్ ప్రసంగిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5016 మంత్రి విద్యార్థులు హాజరయ్యే ఈ పరీక్ష నిర్వహణలో భాగమతి అధికారులంతా జాగ్రత్తగా వహిస్తూ అప్రమత్తంగా ఉండి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలన్నారు.9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసిన వారు బాలరు 1705,బాలికలు 1664,పట్టణానికి చెందినవారు 679,గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు 2690,జనరల్ 193, ఓబిసి 1831,ఎస్ సి 791, ఎస్ టి 554.11వ, తరగతి ప్రవేశానికి బాలురు 941,బాలికలు 706, జనరల్ 137,ఓబిసి 853,ఎస్సి 424,ఎస్టీ 233, అర్బన్ 45 రూరల్ 192 ఉన్నారు.

## ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

-నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 6( ప్రజా జ్యోతి ప్రతినిధి)



సమాచార హక్కు చట్టం పై అందరికీ అవగాహన కలిగించే విధంగా బాధ్యత అధికారులకు ఉండాలని గంగాపురం రాజేందర్ అన్నారు. గురువారం నాడు అచ్చంపేట పట్టణంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి అధ్యక్షులు సభ్యులు కలిసి ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో న్యాయవాది గంగాపురం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలని అని ఆయన కోరారు.ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందని ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరిచి సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సభ్యులను ఆయన సూచించారు. కొన్ని ప్రభుత్వాలు ఈ సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అజీజ్ కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

-స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

-మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

-ఈనెల 13న రైతు దీక్ష కార్యక్రమం విజయవంతం చేయాలి

కల్వకుర్తి, ఫిబ్రవరి 6 ( ప్రజా జ్యోతి) :

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అన్నారు.గురువారం కల్వకుర్తి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. 420 రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఆరు గ్యారంటీలు హామీ ఇచ్చి అధి కారంలోకి వచ్చి14 నెలలు గడిచిన హామీలను నెరవేర్చకుండా గారడీ చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని దుయ్యబట్టారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టి అణగారిన వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే ఆరు హామీలను అమలు చేస్తామని రైతులకు రైతు భరోసా అందిస్తామని రైతులను మభ్య పెట్టి రైతుల ఓట్లు దండుకుని రైతులను నట్టేట ముచ్చాడం దారుణం అన్నారు. జనగణన పేరుతో కులగణను తప్పుల తడకల్లా రూపొందించింది, లక్షల మంది బీసీలకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అన్ని వర్గాలు కులగణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్మరించి, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. సంవత్సర కాలంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేయడంతో స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోయి గ్రామీణ ప్రాంతాలలో పాలన కుంటుపట్టించిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లె ప్రగతి పట్టణ ప్రగతి వంటి సంక్షేమ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పల్లెలను అభివృద్ధి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎల్పీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం అనడం కాదు, బీసీలకు ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 14 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సంస్థలు ఎంపిటిసి జెడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని కులాల వారికి కేటగిరి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతు లేని రాజ్యం ఎద్దు ఏడ్చిన




వ్యవసాయం అభివృద్ధి చెందని, పాడి రైతులకు పాల బిల్లులు సమయానికి అందించకుండా, లీటర్ కు రెండున్నర పైసలు తగ్గించడం, పాడి రైతులకు నాలుగు రూపాయల ప్రోత్సాహం విస్మరించడం సమంజసం కాదన్నారు. బొంగులూరు గేట్ నుంచి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ మీదుగా మారేపల్లి, సాకిబండ తండా వరకు కొత్త రోడ్డును మంజూరు చేసి రోడ్డు కోసం అమాయకులైన నిరుపేద ప్రజలకు చెందిన 12 వందల ఎకరాల భూములను లాక్కొని, ఎకరం రెండు కోట్లు పలుకుతున్న భూమిని, రైతులకు ఎకరాకు 10 లక్షలు ఇస్తామనడం సమంజసం కాదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం అలైన్మెంట్ను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడంతో కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందన్నారు.ప్రజలను మాయమాటలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామన్నారు. తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు మనోధైర్యాన్నిస్తూ స్థానిక ఎన్నికల్లోగెలుపు గుర్రాలను నిలబెట్టి, బిఆర్ఎస్ జండా, పేద ప్రజల, రైతుల జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా పని చేసిన ఎమ్మెల్యేలందరూ కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. రైతు దీక్షను విజయవంతం చేయండి ఈనెల 13వ తేదీన కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారని, ఈ రైతు దీక్ష కు నియోజకవర్గంలోని 7 మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి రైతులు,కార్యకర్తలు, నాయకులు హాజరై రైతు దీక్ష సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, వెల్దండ మాజీ జడ్పిటిసి విజిత రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య,ఆమనగల్ మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు, నాయకులు భావండ్ల మధు, మాజీ ఎంపిటిసి రాములు, గుత్తి వెంకటయ్య, యువజన నాయకులు దారముని గణేష్, కిషోర్, రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బాలిక మృతి

-కుటుంబ సభ్యులను పరామర్శించిన అధికారులు ప్రజాప్రతినిధులు, స్నేహితులు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి )

గుండె జబ్బు (హార్ట్ స్ట్రోక్) ఎవరికి ఎప్పుడు వస్తుందో తెలియదు ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద తేడా లేకుండా వస్తుంది నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన నిశాంత్ కుమార్ ఫరూక్ నగర్ మండలం వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారి కూతురు ఏంజెల్ రోజ్ పదకొండు సంవత్సరాల వయస్సు ఏంజెల్ రోజ్ అనే బాలిక గుండె పోటుతో మృతి చెందడంతో తిమాజీపేట్ మండల కేంద్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి బుధవారం సాయంత్రం శంషాబాద్ స్వగృహంలో ఉండగా ఆడుకుంటున్న సమయంలో బాలికకు ఆకస్మాత్తుగా చాతి నొప్పి రావడంతో తల్లిదండ్రులు అలెర్ట్ అయి హుటా హుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స



అందించగా. చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. విషయం తెలుసుకున్న స్నేహితులు వ్యవసాయ శాఖ అధికారులు మండల కేంద్రంలో ఉన్న ఇంటి వద్ద చేరుకొని కుటుంబ సభ్యులను వ్యవసాయ అధికారులు ప్రజా ప్రతినిధులు చిన్న నాటి స్నేహితులు పాల్గొని పలువురు ఓదార్చి వారి కుటుంబానికి పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అనంతరం భౌతికకాయాన్ని ఖననం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రార్థనలు నిర్వహించారు.

# నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి )

తిమ్మాజీపేట మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవికాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు నీటి సమస్య లను తలెత్తకుండా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అదేవింగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నిధులతో బోరు వేయించడం జరిగింది. గురువారం రోజు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు అబ్దుల్ వసీఫ్ ఏం ఏ రహమాన్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు విద్యార్థులతో పాల్గొని బోరు మోటరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో ఏం జరుగుతోంది

-పిల్లల ప్రాణాలు పోతున్న ప్రభుత్వానికి పట్టదా..?

-బాలనగర్ వసతిగృహం లో విద్యార్థిని ఆరాధ్య ఆత్మహత్య పట్ల ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి

జడ్చర్ల : ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)




మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో విద్యార్థుల వరుస బలవన్మరణాలు నన్నెంతో దిగ్భ్రాంతికి గురి చేసాయి. నిన్న షాద్ నగర్ లో ఓ ప్రయివేట్ పాఠశాల భవనంపై నుండి దూకి నీరజ్ అనే 10వ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే.. నేడు బాలానగర్ గురుకులంలో ఆరాధ్య అనే 10వ తరగతి విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం నన్నెంతో కలచివేసింది. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఈ ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ జానకి తో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అసలు ప్రభుత్వ వసతి గృహాలలో ఏం జరుగుతుంది ?పిల్లల ప్రాణాలు పోతున్నా ఈ ప్రభుత్వం ఎందుకుపట్టించుకోవడం లేదు స్టూడెంట్స్ఆత్మహత్యలకు గల కారణాలు నిగ్గుతేలేలా సమగ్ర విచారణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. సరైన నిఘా, పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయకాంగ్రెస్ అసమర్థత పాలనలో హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ లు, సూసైడ్స్ జరుగుతున్నాయి.విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిజాయితీకి నిదర్శనం ఏఎస్సై గౌస్ పాషా

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి




నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డిఎస్పీ ఆఫీస్ పక్కన గత రెండు నెలల క్రితం నెలకొల్పిన పోలీసు వెల్ఫేర్ సొసైటీ వారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పోలీసులు,సిబ్బంది తమ నిజాయితీని చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి తన సొంత జెసిబి వాహనానికి బుధవారం సాయంత్రం 9,400 రూపాయల డీజిల్ పోయించుకొని ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించాడు.ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించే క్రమంలో పొరపాటున రూ. 93,400 చెల్లించాడు.శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఫోన్లో డబ్బులు చెక్ చేసుకోగా పెట్రోల్ బంకులో పొరపాటున 93,400 చెల్లించానని ఎస్సై గౌస్ పాషా కు సమాచారం అందించాడు.స్పందించిన ఏఎస్ఐ గౌస్ పాషా అదనంగా చెల్లించిన డబ్బులను తీసుకెళ్ళాలని చెప్పడంతో శ్రీనివాస్ అధనంగా చెల్లించిన డబ్బులను ఎస్ఐ గౌస్ పాషా సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీనివాస్ కు అందించి నిజాయితీని చాటుకున్నాను.

## ఈనెల 12న ఉచిత కంటి చికిత్స శిబిరం

-ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలోఈ నెల 12 (బుధవారం) ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు పాత కలెక్టరెట్ భవనం లో ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ గురువారం ఒక ప్రకటనలు తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి అందులో అవసరమైన వారికి క్యాటరాక్ట్ పోరగల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లను మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎనుకొండ లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా ఎనుగొండకు పంపి ఆపరేషన్ నిర్వహిస్తామని, ముందుగా బీపీ,షుగర్ పరీక్షలు చేసుకుని రిపోర్టు, ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు ఏదిని ఒక గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని ఇతర వివులాలకు 9440876556 లేదా 7386940480లో సంప్రదించాలన్నారు.

## కల్లు సీసాలో ఎలుక కలకలం

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని ఓ కల్లు దుకాణంలో కల్లు సీసాలో మరణించి ఉన్న ఎలుక కలకలం రేపింది.
గతంలో కల్లు సీసాలో కట్లపాము ఉన్న ఘటన మరవకముందే మళ్లీ ఎలుక ఘటన చోటు చేసుకోవడంతో ఎక్సైజ్ అధికారులకు షరా మామూలుగా తీసుకుంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు.

## గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య





-అనుమానాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థిని తల్లిదండ్రులు

-పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

-ఘటన పై విచారించి చర్యలు తీసుకుంటాం బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం కలెక్టర్

జడ్చర్ల : ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)

బాలనగర్ మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని తరగతి గదిలోనే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది తమ కూతురిది ఆత్మహత్య కాదని హత్య చేసే ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు అంటూ మృతురాలి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు ఈ ఘటన మహబూబ్ నగర్ జిల్లా బాలనగర్ మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పరిధిలోని చెక్కనపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ రజిత దంపతుల కూతురు ఆరాధ్య 16 బాలనగర్ మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది ఈ క్రమంలోనే గురువారం ఉదయం తోటి విద్యార్థులతో కలిసి



పాఠశాలలోనే ట్యూషన్ కు వెళ్లి వచ్చింది ఈ క్రమంలోనే నేరుగా తన హాస్టల్ రూమ్ లోకి వెళ్ళకుండా తరగతి గది లోకి వెళ్లి హాస్టల్లో పనిచేస్తున్న ఆయమ్మ చీరతో తరగతి గదిలోని ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది కాసేపాటి తర్వాత తరగతి గది వైపు వెళ్లిన చాచార విద్యార్థులు ఆరాధ్య ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించడంతో భయభ్రాంతులకు గురై ఉపాధ్యాయులకు తెలిపారు విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆరాధ్యను పూట పుట్టిన షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు పరిశీలించి ఆరాధ్య అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు నేరుగా షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తమ కూతురిది మృతదేహం చూసి కన్నులుగా విలపించారు అనంతరం బాలనగర్ మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి బాలనగర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల వద్ద చేరుకొని మృతి చెందిన ఆరాధ్య సహచార విద్యార్థులను విచారించగా ఆరాధ్య ఇంతకుముందుకు రెండు మూడు సార్లు చదువు రావడంలేదని తాను చనిపోతానని చెప్పేదని కానీ గత రెండు మూడు రోజుల నుండి కూడా తమతో ఆరాధ్య ఎప్పటి లాగానే ఉండేదని తెలిపారు తమ కూతురిది ఆత్మహత్య చేసుకునే అంత పిరికిది కాదని పాఠశాల ఉపాధ్యాయురాలు తమ కూతురిని అనేక విధాలుగా మాటలతో వేధించే వారిని కాలితో తన్నారని తమ కూతురు ఇదివరకే తెలిపిందని నిన్న మొన్న కూడా పాఠశాలలోనే ఏదో జరిగిందని తమ కూతురిది ఆత్మహత్యగా చిత్రకరించే ప్రయత్నం చేస్తున్నారని పాఠశాల లో పదవ తరగతి క్లాస్ టీచర్ అనిత తమ కూతురిని వేధించేదని పలుమార్లు తరగతి గదిలోనే అవమానపరిచినది తమ కూతురు తమ వద్ద అనేకమార్లు తెలిపిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు తమ కూతురి మృతికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని పాఠశాల ఆవరణలో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా విజయేందిర బోయ ఎస్పీ జానకి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రప్ ఆర్డీవో అనిల్ రెడ్డి డి ఈ ఓ ప్రవీణ్ కుమార్ ఘటన వద్దకు చేరుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న తరగతి గదిని పరిశీలించి సహచార విద్యార్థులతో విచారించారు ఉపాధ్యాయుల తీరు వారి ప్రవర్తన గురించి విద్యార్థులతో వాకాబు చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు అయిన కొమ్ము రమేష్ రజితలను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ ఘటనపై లోతుగా విచారణ చేపట్టి విద్యార్థిని మృతి కి గల కారణాలపై దర్యాప్తు చేయడంతో పాటు మృతురాలి కుటుంబనికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడతామని డిఎస్పి తెలిపారు.







## ఆరు హామీలు ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్






-ఇంత త్వరగా ఫెయిల్ అయిన ముఖ్యమంత్రి చరిత్రలో లేదు

-సొంత జిల్లాలోని ఎమ్మెల్యేల తిరుగుబాటే అందుకు నిదర్శనం

కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా అడగడం అవివేకం

-మాజీ బీసీ కమిషన్ సభ్యుడు బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి ఆచారి

జడ్చర్ల ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మరి ముఖ్యంగా రైతులను వృద్ధులను వికలాంగుల్లో ఆశలు రెక్కెత్తించి ఉద్దేశపూర్వకంగా మోసం చేసిందని ఇలా మోసం చేసిన కాంగ్రెస్కు స్థానిక ఎన్నికల్లో ప్రజలు కరువు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ఆచారి అన్నారు. గురువారం రోజు నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మూడు పంటల చేయాల్సిన రైతు భరోసా డబ్బులు వేయకుండా ఏదో ఒక గ్రామంలో రైతు భరోసా వేసి రైతుల రైతు భరోసా వేసామని సంకలు గుద్దుకుంటున్నారని ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోగా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారని విమర్శించారు రాష్ట్ర చరిత్రలోనే ఇంత త్వరగా ఫెయిల్ అయిన ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదని ముఖ్యమంత్రి పనితీరు పట్ల ఆయన నియంత్ర ధోరణి పట్ల విసుగు చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలు ఆయన సొంత జిల్లా ఎమ్మెల్యేలే ఆయనపై తిరుగుబాటు కు సమయత్వం కావడం రేవంత్ రెడ్డి పాలన తిరుపట్ల రాష్ట్ర ప్రజలు ఎంత అసంతృప్తిగా ఉన్నారు అర్థమవుతుందని అన్నారు ముఖ్యమంత్రి ఇలా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తాము మహారాజులమనే ధోరణితో అభివృద్ధిని పట్టించుకోకుండా ప్రజలను విస్మరిస్తున్నారని అన్నారు గత పది ఏళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రస్తుతం సంవత్సరం నుండి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుండి చట్టబద్ధంగా తీసుకోవాల్సిన అన్ని అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టి ఇప్పుడు జాతీయ హోదా అడగడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలనాలతో రాష్ట్ర ప్రజలు విసుకు చెందారని రాష్ట్రం బాగుపడాలంటే అభివృద్ధి పథంలో పయనించాలంటే రాష్ట్రంలో నరేంద్ర మోడీ సహకారం ఉండాలని అందుకు రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఢిల్లీలో బిజెపి పార్టీకి అక్కడి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి బిజెపి పార్టీని ఆశీర్వదించాలని ఎల్లుండి జరగబోయే ఫలితాల వెల్లడిలో బిజెపి పార్టీ అధికారంలోకి రాబోతుందని దీంతో రాష్ట్రంతో పాటు దేశంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతాయని అన్నారు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమయం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి బిజెపి నాయకులు లక్ష్మారెడ్డి, పోలా శ్రీధర్, వెంకటేశ్వర రెడ్డి, నారాయణరెడ్డి, సతీష్ శివ తదితరులు ఉన్నారు.

## దంపు యాడు ఏర్పాటు ప్రభుత్వం నిర్మించుకోవాలి

-భాజపా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి)



ప్రభుత్వం నల్లవల్లి అటవీ ప్రాంతంలో 152 ఎకరాలలో దంపు యార్డు ఏర్పాటు ఆలోచనను వెంటనే విరమించుకోకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లెష్ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు పంతులు హరీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గురువారం మాట్లాడుతూ నర్సాపూర్ ప్రాంత ప్రజలు ఇప్పటికే ఇరువైపులా బోరపట్ల, బొంతపల్లి పారిశ్రామికవాడల వాయు జల కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారని అలాంటి నర్సాపూర్ ప్రాంతంలో ని పచ్చని అటవీ ప్రాంతమైన నల్లబెల్లి ప్రాంతంలో 150 ఎకరాలలో దంపు యార్డు ఏర్పాటు చేయడం వల్ల నర్సాపూర్ ప్రాంత ప్రజలు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున వెంటనే ప్రభుత్వం డంప్ యార్డ్ ఏర్పాటు ఆలోచనను విరమించుకోవాలన్నారు. హైదరాబాదులోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వేస్టేజ్ డిస్పోజబుల్ యంత్రాలను ఏర్పాటు చేసి అక్కడి చెత్తను అక్కడే నిర్వీర్యం చేయాలని అన్నారు. హైదరాబాద్ చెత్తను తతీసుకొచ్చి ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల నెత్తిన రుద్దుతామనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. ప్రభుత్వం మొండిగా ముందుకెళ్తే భాజపా తరపున ఉద్యమం తీవ్రతరం చేసి డంపియాడు ఏర్పాటు పనులు అడ్డుకుంటామన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి డంపు యార్డ్ ఏర్పాటు పనులు అడ్డుకుంటామని అవసరమైతే ఈ అంశాన్ని పార్లమెంట్లో రఘునందన్ రావు లేవనెత్తి పచ్చని అటవీ ప్రాంత దుర్గంధంతో ఎడారిగా మారకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు లింగం తదితరులు పాల్గొన్నారు.

## భాజపా జిల్లా అధ్యక్షున్ని ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు

-జర్నలిస్ట్ లు సహకరించాలి వాల్దాస్ మల్లేష్ గౌడ్



కొల్చారం (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వాల్దాసు మల్లేష్ గౌడ్ ను గురువారం నాడు నర్సాపూర్ స్వగృహం లొ జిల్లా ప్రతినిధులు, మండల జర్నలిస్టులు కలిసి అయన ను శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల ఎప్పటికప్పుడు నిరసనలు తెలియజేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తారని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన బీజేపీ అధిపత్యం కనబరుస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష పదవుల ఎంపికకు కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావుల సహకారం మరువలేని తెలిపారు. నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టిన భారతీయ జనతా పార్టీ అధిష్టానంకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. మీడియా సహకారం ఉండాలని కోరారు. అధ్యక్షుని కలిసిన వారిలో జిల్లా ప్రతినిధులు రామకృష్ణ గౌడ్ నాగభూషణం మండల జర్నలిస్టులు అశోక్ గౌడ్, శ్రీధర్, లక్ష్మీనారాయణ గౌడ్, శివకుమార్, నర్సిములు రాజు,నవీన్ ,వంశీ, మండల బీజేపీ అధ్యక్షులు పంతులు హరీష్,లింగం తదితరులు ఉన్నారు.

## మెదక్ జిల్లా నూతన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ కి సన్మానం...



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా మల్లేష్ గౌడ్ ను రాష్ట్ర నాయకత్వం నియమించగా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం పేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రజా సమస్యలపై పోరాడటానికి మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఓబీసీ సెల్ అధ్యక్షులు బండల శ్రావణ్.. కృష్ణ తదితరులు పాల్గొన్నారు....

# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం...

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి




పెద్ద శంకరంపేట్ తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ అడ్మిషన్ల కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీలత తెలిపారు.. తరగతులు వారిగా 6వ తరగతి ప్రవేశానికి 100 సీట్లు.. 7వ తరగతి ఏడు సీట్లకు ఓసి జనరల్ 4, బీసీ బాలిక 1, బి సి బి జనరల్ 2...8 వ తరగతి 3 సీట్లకు ఓసి జనరల్ 2, బీసీ ఏ జనరల్ 1..9వ తరగతి 3 సీట్లకు ఓసి జనరల్ 2, ఎస్సీ జనరల్ 1.. పదవ తరగతి 2 సీట్లకు ఎస్టీ జనరల్ ఒకటి, ఓసీ జనరల్ ఒకటి ఖాళీల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉచిత పుస్తకాలు ఉచిత యూనిఫామ్ భోజన సదుపాయం కల్పిస్తామని ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 28/02/ 2025 వరకు సంబంధిత పత్రాలతో అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీలత తెలిపారు.. పరీక్ష తేదీ 13/04/2025 నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు...

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి.



నారాయణఖేడ్:

భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గం లో గ్రాడ్యుయేట్ MLC BJP అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కోసం గ్రాడ్యుయేట్ అభ్యర్థులను కలిసి మద్దతు చేయాలని కోరారు. అనంతరం బార్ కౌన్సిల్ మరియూ వివిధ పాఠశాలలు మరియూ కళాశాలలో పట్టభద్రులను కలిసి అంజిరెడ్డి మొదటి ప్రధాన్యత ఓటు వేసి బిజెపికి బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి , ముత్తిరెడ్డి , నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, బిజెపి రాష్ట్ర నాయకులు అరుణ్ రాజ్ శేరికార్,రాష్ట్ర ఓ బి సి మోర్చా సభ్యుడు సాయిరాం , శేరికార్, న్యాయవాది మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# లాభాల బాటలో మహమ్మద్ నగర్ సహకార సంఘం





కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 6

లాభాల బాటలో మహమ్మద్ నగర్ సహకార సంఘం నడుస్తుందని సంఘం చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి తెలిపారు గురువారం మహమ్మద్ నగర్ గేట్ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం మహాజన సభ సంఘం అధ్యక్షులు బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సంగం ఈ వార్షిక లావాదేవీలను సభకు వివరించారు అనంతరం గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీ కోటి రూపాయల పైగా లాభాల బాటలో నడుస్తున్న అన్నారు సొసైటీ రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు సహకార సంఘం సేవలు రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గతంలో అసైన్డ్ భూమి రుణాలు ఇవ్వలేమని ఇప్పుడు వచ్చిన జీవ ప్రకారం కొత్త రుణాలను అందిస్తున్నామన్నారు చిన్న తరహా పరిశ్రమకు నాలుగు లేదా ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులు 30 లక్షల వరకు రుణాన్ని పొందవచ్చని సూచించారు సంగం సభ్యులు రైతుల సూచనల మేరకు రెండు లక్షల వరకు ఉన్న ఖాతాదారులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు వెంటనే రుణమాఫీ కానీ రైతులకు మాఫీ చేయాలని అలాగే గోదాంలు నూతనంగా నిర్మించిన సంఘం భవనానికి వ్యవహార కూడా తదితర అంశాలపై తీర్మానించారు తాను మూడు పర్యాయాలు సంఘం



అధ్యక్షులుగా కొనసాగాలని ఫిబ్రవరి 14 పదవీకాలం పూర్తుందని 15 సంవత్సరాలు తనను ఆదరించిన సంఘం సభ్యులకు రైతులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు సంఘం అభివృద్ధికి తాను ఎప్పుడు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డి సి సి బి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ సొసైటీ వైస్ చైర్మన్ చిన్న రెడ్డి సొసైటీ డైరెక్టర్ రాయగిరి రాములు రమేష్ గుప్తా పోచయ్య మల్లేశం సిబ్బంది దుర్గా గౌడ్ సుధాకర్ విష్ణు సొసైటీ పరిధి రైతులు మైపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి వీరారెడ్డి రఘు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచుకోవాలి.





**-డిజిటల్ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి**

**-ప్రాథమిక సహకార సంఘం**

**-ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృత పరచాలి**

**-మండలంలో విస్తృత పర్య టించిన**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

కొల్చారం (ప్రజాజ్యోతి)

ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృతపరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా లోని కుల్చారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ప్రాథమిక సహకార సంఘం ఎరువుల గోడౌన్ ని తనిఖీ చేశారు. ఎరువులు నాణ్యత, పంట విస్తీర్ణానికి అనుగుణంగా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచుకోవడం సంబంధిత వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసురం తండా కు సంబంధించి రైతుల పొలాలకు నేరుగా కలెక్టర్ వెళ్లి మండల వ్యవసాయ అధికారుల ద్వారా డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట సర్వే జిల్లాలో పగడ్బందీగా అమలు జరుగుతుందని, పంట డిజిటల్ సర్వేలో ద్వారా, పంటల విస్తీర్ణం, పంట దిగుబడి, పంట నష్టం, , సంబంధించిన సమగ్ర వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా పంటల ప్రణాళికలురూపొందిస్తున్నట్లు వివరించారు. దీని కనుగుణంగా పంటలకు సంబంధించిన అవసరాలను గుర్తించవచ్చు అని పేర్కొన్నారు పంటల సర్వే ద్వారా . పంటల సాగుకు సంబంధించిన వివరాలను సేకరించి అంచనా వేయడంలో మండల వ్యవసాయ అధికారులు వారి పనిలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ , సంబంధిత మండల వ్యవసాయ అధికారి శ్వేత , చైర్మన్ మనోహర్, సిఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పశు వైద్యశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మండల కేంద్రం కుల్చారం లోని పశువైద్యశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. పశు వైద్యశాలలో సిబ్బంది హాజరు పట్టిక, పశువుల వ్యాధి నిరోధక టీకాలు, మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా పశువులకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందించి వ్యాధుల బారి నుండి రక్షించాలని అన్నారు. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏడుపాయల పార్కింగ్ నియంత్రణ పై శాశ్వత చర్యలు






**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )

ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణ పై శాశ్వత పరిష్కారానికి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణకు శాశ్వత పరిష్కారం, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాతర నిర్వహణకు శాఖల వారీగా కార్యచరణ పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దేవాలయం ఆదివారం రోజు భక్తులు తండోపతండాలుగా అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని పార్కింగ్ నియంత్రణ చాలా కష్టతరమైతున్న తరుణంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అనంతరం రానున్న మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర నిర్వహణ ఏర్పాట్లపై శాఖల వారీగా నిర్వహించే కార్యక్రమాలపై సమగ్ర కార్యచరణ తయారు చేసి సోమవారం లోగా సమర్పిస్తే అటువంటి నివేదికలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

**-నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.**

నారాయణఖేడ్:



పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టుకొని చూసుకుంటానని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జుక్కల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయరామ్ కాలుకు ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి . వారితోపాటు లక్ష్మణ్ రావు న్యాయవాది, కమ్మరి సాయిలు ,సుంక సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వధువు కు పుస్తె మట్టెలు అందజేత

కొల్చారం (ప్రజాజ్యోతి )



పేదింటి బిడ్డల పిల్లల పెళ్లిళ్లకు తన వంతు సాయం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి గురువారం నాడు కొల్చారం మండలం సీతారాం తాండ గ్రామంలో కరంతోట్ సునీత భాయ్ లాల్ సింగ్ కుమార్తె వివాహానికి తనవంతుగా పుస్తెమెట్టెలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్, గిరజన మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్ , సీతారం తాండ బూత్ అధ్యక్షులు అంజి నాయక్ , బిజెపి నాయకులు మంగలి లింగం , సంతోష్ , శివలాల్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# దూపల్లి గ్రామంలో మహాజనసభ.

రెంజల్, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి ):



రెంజల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామంలో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున మహా జనసభ నిర్వహించారు. సందర్భంగా సొసైటీ చైర్మన్ భూమారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గ్రామ ప్రజలు మరియు సొసైటీ సభ్యుల సహకారంతో అభివృద్ధి పథంలో నడుస్తుంది ఇందుకు గల కారణమైనటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం సొసైటీ ఖాతాలో మొత్తం నిల్వ ఉన్నటువంటి రుసుము 90 లక్షలకు గాను ఇరవై ఐదు లక్షలు కచ్చితంగా ఉన్నట్టుగాను మరియు 35 లక్షలు బకాయి అమౌంటు ఉన్నట్టు తెలియజేశారు. ఈ సొసైటీ రుసుము ద్వారా నూతనంగా సొసైటీ గోదామును మరియు భవిష్యత్తులో గోదాముకు ఉపయోగపడే ఖాళీ స్థలమును తీసుకున్నట్టు తెలియజేశారు. 116 పైలెట్ గ్రామ సొసైటీలలో దూపల్లి గ్రామం కూడా ఎంపిక కావడం చాలా ఆనందంగా భావిస్తున్నామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పల్లె సాయిలు, గంగాధర్, ప్రతాపరెడ్డి, రవికుమార్, రాజకుమార్, వరలక్ష్మి ,జీవన్ రెడ్డి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై టాస్క్ పోర్స్ దాడి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మి ప్రియ నగర్ ప్రాంతంలోని కస్తూర్బా కాలనీలో ఓ ఇంటిలో జరుగుతున్న పేకాట స్థావరం పై టాస్క్ పోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ ఇంచార్జీ సిపీ సింధుశర్మ ఆదేశాలతో నిజామాబాద్ సిసిఎస్ ఎసిపి,ఇంచార్జీ టాస్క్ పోర్స్ ఎసిపి టాస్క్ పోర్స్ సిఐ అంజయ్య అధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. పేకాట స్థావరం నిర్వహకుడు తోట సత్యనారాయణ అలియాస్ సత్యంతో పాటు ఎడుగురు పేకాట రాయుళు పట్టుబడ్డారు. వారి వద్దనుంచి 7 సెల్ పోన్ లు,రూ. 30,500 స్వాధినం చేసుకున్నారు. వారిని రూరల్ పోలీసులకు అప్పగించారు. పేకాట నిర్వహకుడు సత్యం పై నిజామాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ లలో పేకాట కేసులు ఉన్నట్లు తెలిసింది.

# కాలేశ్వరం మట్టి.. ఖాళీ




నర్సాపూర్(ప్రజాజ్యోతి)



కాలేశ్వరం మట్టి ఖాళీ,అవసరాలకు అనుగుణంగా విచ్చలవిడిగా యదేచ్చగా కాలేశ్వరం మట్టిని ఖాళీ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి,మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రారంభించిన కాలేశ్వరం ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు పనులను నిలిపివేయడంతో 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే'... అనే విధంగా కాలేశ్వరం ప్రాజెక్ట్ కానవస్తుంది. మండల పరిధిలోని రెడ్డిపల్లి శివారులోని కాలేశ్వరం ప్రాంతం నుండి విచ్చలవిడిగా అక్రమార్కులు కాలేశ్వరం మట్టిని ఖాళీ చేస్తున్నారు.పగలు రాత్రులు అనే తేడాలేమీ లేవు.అవసరానికి అనుగుణంగా మట్టిని కాజేస్తూ జేబులు నింపుకుంటున్నారు.సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ కాలేశ్వరం మట్టి తవ్వకాలను నిలిపివేయాలని స్థానికులు కోరారు.

# పోగొట్టుకున్న చరవాణిని బాధితుడికి అందజేసిన ఎస్ఐ సాయన్న.

రెంజల్, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి ):




రెంజల్ మండల కేంద్రంలోని దండిగుట్ట గ్రామానికి చెందిన వినోద్ గత కొద్ది రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ ఎక్కడో పోయిందని రెంజల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెంజల్ ఠాణా సిబ్బంది తక్షణమే స్పందించి సి ఈఐఆర్ ఫోటో ద్వారా ట్రెస్ చేసి చరవాణిని కనిపెట్టి భాధితుడికి అందజేశామని రెంజల్ ఠాణా ఎస్సై సాయన్న తెలియజేశారు. వారితో పాటు పోలీస్ కానిస్టేబుల్ గణేష్ ఉన్నారు.

### అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో.

రెంజల్, ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండల కేంద్రంలోని వీరన్న గుట్ట గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ ను



స్థానిక ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పాలు గుడ్లు సరైన మోతాదులో ఇస్తున్నారా లేదా అని అంగన్వాడీ టీచర్ కు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలింతలకు కూడా అల్పాహారం మరియు బాలమృతం తూచా తప్పకుండా ఇవ్వాలని తెలియజేశారు. అలాగే పిల్లల యొక్క ఎత్తు మరియు బరువులను పరీక్షిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటిస్తోంది. ఐదేళ్లకోసారి జరిగే పర్యటనలో భాగంగా నాలుగోసారి కళాశాలను సందర్శించారు. గతంలో బి గ్రేడ్ ఉన్న కాలేజిలో ఏ గ్రేడ్ సాదన కోసం ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డితోపాటు అధ్యాపక బృందం అహర్నిశలు కృషి చేస్తూ వస్తోంది. ధీనిలో భాగంగానే న్యాక్ బృందం, 6,7తేదిలలో జిజి కాలేజిలో పర్యటిస్తోంది. బృందం తిలకించేందుకు గాను స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఎన్సిసి,ఎన్ఎస్ఎస్,క్రీడలు,చరిత్ర,ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం,టిఎస్ఐసిఈ ప్లేస్ మెంట్,ఎంటర్ ప్రేన్యునల్ డెవలప్మెంట్,జిజ్ఞ స్టడీ ప్రాజెక్ట్ సెల్,కంప్యూటర్ సైన్సు విభాగం స్టాల్స్ నెలకొల్పి వారు సాదించిన విజయాలను పొందుపరిచారు. పర్యటనకు వచ్చిన బృందం ప్రతి అంశాన్ని పరిశీలిస్తూ ప్రశ్నల వర్షాన్ని యాజమాన్యంపై కురిపిస్తోంది. వీటన్నింటికి వచ్చిన వారికీ అర్థమయ్యేలా సానుకూలంగా వివరించి చెబుతున్నారు. న్యాక్ బృందంలో చైర్ పర్సన్ రాకేష్ కుమార్ గుప్తా,సభ్యులు హరిచంద్ర రమణే,అనిరుద్ భార్గవన్ ఉన్నారు.

# 12 కోట్ల విలువైన మత్తు పధార్థల దహనం



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటేండేంట్ పరిధిలో 154 కేసుల లో పట్టుబడిన 12 కోట్ల విలువైన నిషేదిత మత్తు పధార్థాలను దగ్ధం చేశారు. నిజామాబాద్ ఈఎస్ మల్లారెడ్డి అదేశాల మేరకు డ్రగ్ డిస్పోజల్ కమిటి అమోదించిన నిషేదిత మత్తు పధార్థాలైన 1700 కిలోల ఎండు గంజాయి,64.27కిలో ల ఆల్ప్రజోలం, 72.2కిలోల డైజీపాం,ఒక గంజాయి మొక్కను జిల్లాలోని జక్రాన్ పల్లిలో గల శ్రీ మెడికేర్ లో దహనం చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం నిజామాబాద్ ఎక్సైజ్ హెచ్ఓ,సిబ్బంది పాల్గోన్నారు.

# మాల సంఘాల జే ఏ సి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి, సీఎం దిష్టిబొమ్మల దగ్ధం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

ఎస్సీ వర్గీకరణ మంత్రి మండలి ఆమోదం తెలుపడంని, అసెంబ్లీలో శమిమ్ అక్తర్ కమిటీ నివేదికను ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లాలోని మాల సంఘాల జే ఏ సి ఆధ్వర్యంలో గురువారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ( ఆంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ గతంలో ఆరు శాతం మాలలకు రిజర్వేషన్ ఉంటే ఇప్పుడు దానిని 5 శాతానికి తగ్గించడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగే మోడీ కనుసన్నల్లో పని చేస్తున్న కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప వర్గీకరణను చేస్తున్నారని అన్నారు. మాలల భవిష్యత్తును అందక్కరంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఉపాద్యాయ,గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పని చేసి కాంగ్రెస్ ఓటమి కోసం మాలలు పని చేయాలని కోరారు. మాల జాతి ద్వారా రాజకీయ చేస్తున్న ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ లో నోరు విప్పక పోవడ్డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మాల ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు వర్గీకరణకు వ్యతిరేకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎల్లము



మాట్లాడుతూ మాలలు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వచ్చి నిరసన తెలపాలని కోరారు. అనంతం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల (టీమ్) నాయకులు అలుక కిషన్ దేవదాస్ లు మాట్లాడారు. అంతకు ముందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. అరగంట పాటు రాస్తారోకో చేసారు. అలుక కిషన్, దేవదాస్, ఉదయ్, నాగరాజు, స్వామిదాస్, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ విద్యారంగాన్నినిర్లక్ష్యం చేశాయి

## -పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు విద్యారంగాన్నినిర్లక్ష్యం చేశాయని పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి ఆరోపించారు. నగరంలోని నిఖిల్ సాయి హెూటల్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ వర్క్ షాప్ గురువారం జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు,ప్రైవేటు ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఇచ్చిన నోటిఫికేషన్లకే ఉద్యోగా లిచ్చి కాంగ్రెస్ చేతులు దులుపుకుందన్నారు. యువవికాసం గ్యారంటీ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అనంతరం బీజేపీ తోనే యువతకు భవిష్యత్తు అని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. విద్యావంతులు ఆలోచనతో ఓటు వేయాలని సూచించారు. దేశం కోసం పనిచేస్తున్న పార్టీ అభ్యర్థులను మండలికి పంపించేందుకు సహకరించాలని కోరారు. ప్రతిపక్షాలు



కాంగ్రెస్ కు తొత్తులుగా మారాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ వ్యాఖ్యనించారు. పట్టభద్రులు, టీచర్ల సమస్యల పరిష్కారం బీజేపీ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ లపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీయే అన్నారు. మండలి లో నిరుద్యోగుల తరపున గొంతు వినిపించేందుకు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# మహిళలు వేదింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి



## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు పెరుగుతుండటం వారి ప్రగతికి ప్రతిబంధకంగా మారుతోందని, మహిళలు వేదింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల అన్నారు. నగరంలోని పోలిస్ పరేడ్ మైదానంలో గురువారం మహిళలు పనిచేసే చోట జరుగుతున్న లైంగిక వేధింపుల పైఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేధింపులు,దాడులు మహిళల్లో అభద్రతను పెంచి పోటీ ప్రపంచంలో వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని,శారీరకంగా,మానసికంగా వారిని క్షోభకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. స్త్రీలపై అత్యాచారానికి పాల్పడినా,శారీరక సంబంధం పెట్టుకొమ్మని బలవంతం చేసినా,వారితో అశ్లీల పదజాలం



వాడినా,అశ్లీలంగా ఎటువంటి సైగలు చేసినా,అశ్లీల చిత్రాలు తీసినా,చూపించినా,శారీరకంగా గాని మానసికంగా గాని వారిని ఎటువంటి లైంగిక ఇబ్బందులకు గురిచేసినా అవి లైంగిక వేధింపుల క్రిందికి వస్తాయని పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయం,ప్రభుత్వరంగ సంస్థ,ప్రైవేటు సంస్థ,ప్రభుత్వ, పైవేటు కర్మాగారం,విద్యాసంస్థ,ప్రభుత్వ,ప్రైవేటు అనుబంధ సంస్థ,సొసైటీ,ట్రస్టు,ఎన్జివో,సేవలందించే సంస్థ,ఆసుపత్రి లలో మహిళపై లైంగికంగా వేధిస్తే వెంటనే స్థానిక పోలిస్ స్టేషన్ లో లేదా షీ టీమ్,భరోసా కేంద్రాలలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు పని చేసే చోటు లైంగిక వేధింపులకు గురికాకుండా అందుకు సంబంధించిన పని పరిశ్రమలు లేదా కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పని చేసే చోటు మహిళలకు లైంగిక వేధింపులకు గురి చేసినట్లయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

# సిద్దిపేట ప్రాంత రోడ్డు ప్రాజెక్టుల పారకపు నీటి కాలువలు మిగులు పనుల ను డబ్బులు ఇవ్వకుండా అడ్డుకుంటుంది కాంగ్రెస్సే!





**చిన్నకోడూర్, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):**
సిద్దిపేట ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు పనులను నీటిపారుదల కాలువల పనులను ముందుకు పోకుండా డబ్బులు కేటాయించకుండా అడ్డుపడ్డది. కాంగ్రెస్ అని బిఆర్ఎస్ పార్టీ మండల సమన్వయకర్త పాల.సాయిరాం.మండల పరిధిలోని విఠలాపూర్ రంగాయపల్లి గ్రామాలలోని .ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,సాయిరాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన. తర్వాత అప్పటికే నిధులు కేటాయించి సిద్దిపేట నియోజకవర్గంలో రవాణా సౌకర్యార్థం రోడ్లు రైతులకు సాగునీరు అందించడానికి నీటి కాలువలు నడుస్తా ఉంటే .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క నిధులను అర్ధాంతరంగా వేరే చోటికి మళ్ళించి. అభివృద్ధి జరగకుండా అడ్డుపడడమే కాకుండా బిఆర్ఎస్ను నిందించే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చేస్తున్నాడని ప్రజలు గమనిస్తున్నారు.రాబోయే రోజులలో ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం తప్పదని స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ,ముదిరాజ్ కొండం రవీందర్ రెడ్డి, కామిని ఉమేష్ చంద్ర,ఇట్టబోయిన శ్రీనివాస్, గుండెల్లి వేణు, మధుసూదన్ రెడ్డి ,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తంకుమార్ కు లేఖ రాసిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**చిన్నకోడూర్ , ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి):**
మండల పరిధి చిలకలపల్లి గ్రామాన్ని ముప్పు గ్రామంగా గుర్తించాలని వారికి ప్రత్యేక పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్యాకేజీలు ఇవ్వాలి. నీటి భారీ పారదల శాఖ మంత్రికి ఉత్తంకుమార్ రెడ్డికి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు లేఖ రాశారు. గ్రామంలోని చుట్టూ కాళేశ్వరంలో భాగంగా అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ నిర్మాణంలో భాగంగా పక్కన ఉన్న కొచ్చగుట్టపల్లి గ్రామంలోని 14 కుటుంబాలను నిర్వాసితులను గుర్తించి ప్యాకేజ్, ఆర్ డి ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టమన్నారు. దీనిని పక్కనే 50 మీటర్ల దూరంలో చిలకలపల్లి గ్రామం కూడా ఉందని లేక లో పేర్కొన్నారు. ఈ గ్రామాన్ని అప్పటి ఎఫ్ ఆర్ ఎల్ లో రెండు ఇండ్లు నాలుగు కుటుంబాలు మాత్రమే ముప్పుకు గురి కావడంతో ఆర్డిఆర్ ప్యాకేజీ ఇవ్వడం జరిగిందన్నారు... ప్రస్తుత మదనపు టీఎంసీ పంప్ పనులలో భాగంగా బ్లాస్టింగ్, డంప్ యాడు గ్రామం 3వైపులు అన్నపూర్ణ రిజర్వాయర్ నీళ్లు ఉండడంతో ఇండ్లకు నీళ్లు చేరడం, సరే అనే సెల్ సిగ్నల్స్ తీసేయడంతో రవాణా సౌకర్యం లేదు. ఇలా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి రావడం జరిగిందని. ఈ లేఖ ద్వారా తమరు దృష్టికి తీసుకెళు న్నామన్నారు. గతంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆర్. అడ్ .ఆర్ కమిషనర్ గారికి ఈ విషయంపై లేక కూడా రాశామన్నారు... కావున ఈ




అంశాలను పరిగణలోకి తీసుకొని చలకలపల్లి గ్రామాన్ని ముప్పు గ్రామంగా గుర్తించి నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ ఆర్డిఆర్ కాలనీ నిర్మాణం చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఉత్తంకుమార్ రెడ్డి గారికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గత 17 రోజులుగా నిరాహార దీక్ష ధర్నా చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామాన్ని ముప్పు గ్రామంగా గుర్తించి చిలకలపల్లి గ్రామస్తులను వెంటనే ఆదుకోవాలని కోరారు. గతంలోనే ఆర్ .అండ్.ఆర్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆర్ .అండ్ .ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి తో హరీష్ రావు ఫోన్లో మాట్లాడి విషయాని ఉత్తంకుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు..

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

**రాయపోల్ ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**



అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం బ్రేక్ వేయడంతో వాహనం అదుపుతప్పి వాహనంపై కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన తిమ్మక్ పల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథను ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ మహేష్ (32) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ప్రతిరోజులాగే గురువారం వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో తిమ్మక్ పల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వాహనం అదుపుతప్పి ద్విచక్ర వాహనంపై కిందపడ్డాడు. తలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స నిర్వహించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు మహేష్ మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.



# ప్రయోగ పరీక్ష కేంద్రాల తనిఖీ చేసిన డిఐఈఓ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల నిర్వహణను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొదటి స్పెల్ పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల,వాణి ఒకేషనల్ జూనియర్ కళాశాల,సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేయగా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం డిఐఈఓ రవికుమార్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో జియో ట్యాగింగ్ చేయాలని,కెమెరాలు పని చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.ఈ తనిఖీల్లో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య,రజియుద్దీన్ పాల్గొన్నారు.

# సిద్దిపేట నుండి రామ,శివ లక్ష లిఖిత నామ పత్రాలు అందజేత



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**
హరిహర లిఖిత మహాయజ్ఞం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన నిర్వహించారు. అందులో భాగంగా గురువారం సిద్దిపేట చుట్టు ప్రక్కల గ్రామాల నుండి లక్షకు పైగా రామ,శివ నామాలు లిఖించిన పత్రాలను నాసర్ పుర హనుమాన్ దేవాలయంలో సీతారామాంజనేయ సేవా సమితి వారు సేకరించి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కి దేవాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం జరుగుతున్న లిఖితయజ్ఞంలో పాలుపంచుకోవడం ప్రతి భక్తుడు భక్తితో లిఖించి అందించడం వారి భక్తికి నిదర్శనం అన్నారు. అనంతరం రామకోటి రామరాజును సీతారామ సేవా సమితి వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పెందోట శ్రీనివాస చారి, బోనాల శ్రీనివాస్, అయిత శ్రీకాంత్, జాప మధు, కాసోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



కోహెడ, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి):

గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో కోహెడ మండల కేంద్రంలో గురువారం 10 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గామ ఫౌండేషన్ CEO దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గం MCO కొంకటి అరుణ, ధనరాజ్ సమన్వయాన్ని అందించగా, ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ చెట్కూరి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, గామ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని గామ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

-చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి ):

బాధిత కుటుంబాలను ఆదుకోవడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం రోజున హైదరాబాదులోని తన నివాసంలో తొగుట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన మదునాల శశాంక్ తండ్రి సంతోష్ గౌడ్ గారికి 2.50.000/- వేల రూపాయలు ఎల్వోసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ పండ్ తో పాటు ఎల్ఓసి నిరుపేద కుటుంబాలకు చెదోడువాదోడుగా నిలుస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రభాత రావు, రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక కో ఆర్డినేటర్ అమర్ రెడ్డి , విజయ్ పాల్ రెడ్డి, వెంగల్ రావ్ , ప్రవీణ్ రజక ,రాజా గౌడ్ , సంద్రా శ్రీకాంత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందం చే కనువిప్పు కార్యక్రమం





**- సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- గంజాయి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి**
**- రాయపోల్ ఎస్సై రఘుపతి**

రాయపోల్ ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి:

రాయపోల్ మండలంలోని అనాజిపూర్ గ్రామంలో రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనాజిపూర్ గ్రామంలో బుధవారం రాత్రి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి మాట్లాడుతూ
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని ఎస్సై రఘుపతి సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాన్ని డ్రైవ్ చేయాలి, చాలా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయి, ఒక రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని ఆర్థికంగా మానసికంగా కృంగదీస్తుంది రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్య అవసరమని అన్నారు. సెల్ ఫోన్ వాడేటప్పుడు చాలా జాగ్రత్తగా పాటించాలని గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త ఉండాలన్నారు. మూఢనమ్మకాలను నమ్మొద్దని గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు అని గమనిస్తూ ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, క్రాంతి కుమార్, బాబాయి నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు రాయపోల్ ఏఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్బా స్కూల్లో తనిఖీ చేసిన





**-వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి**
**-పదవ తరగతి విద్యార్థులు మద్య శాతం ఉత్తీర్ణ సాధించి మండలాన్ని జిల్లాలోని ఉత్తమంగా ఉంచాలి**

రాయపోల్ ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసికట్టుగా కృషి చేయాలని వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పాఠశాలల రికార్డులన్నిటినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. పిల్లల విద్యాభివృద్ధికై ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10 వ తరగతి విద్యా జీవితంలో మొదటి అడుగు దాన్ని సరిగా వేయడానికి విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ఉపాధ్యాయులు బోధించిన అంశాలు సక్రమంగా నేర్చుకొని అందరూ ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం డిఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు. అనంతరం వారు పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించి విద్యార్థుల స్నాక్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఆక్షన్ ప్లాన్ ఉపాధ్యాయులు అందరూ చక్కగా అమలు పరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కేజీబీవీ ఎస్ఓ సుగంధ లత, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి కోసం అప్పు తీసుకొని అప్పు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న యువ రైతు మృతి

**రాయపోల్ /దౌల్తాబాద్ ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**

ఇంటి కోసం ప్రైవేట్ బ్యాంకులో తీసుకున్న రుణం తీర్చలేక తీవ్ర మనస్తాపం చెంది వ్యక్తి మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన తుమ్మల సత్యనారాయణ (41) గొల్ల కురుమ వృత్తితో పాటు హమాలి పని చేస్తూ జీవనం సాగిస్తుంటారు. మూడు సంవత్సరాల క్రితం ఐఐఎఫ్ఎల్ ప్రైవేట్ ఫైనాన్స్ సిద్దిపేట బ్యాంకు నుంచి రూ. 16 లక్షల ఇంటి రుణం తీసుకున్నారు. ఈ ఋణం చెల్లించడానికి ప్రతి నెల రూ.22 వేల వాయిదా చొప్పున చెల్లించాలి. అయితే గత కొద్ది నెలల నుంచి నెలవారి ఈఎంఐ చెల్లించడం లేదు. దీనితో ఐఐఎఫ్ఎల్ ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకు వారు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇంటికి వచ్చి ఈ యొక్క ఇల్లు ఐఐఎఫ్ఎల్ ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకుకు చెందినదని ఇంటి గోడకు రాసి వెళ్లారు. దానితో ఇంటి అప్పు తీర్చే మార్గం కనబడక సత్యనారాయణ తీవ్ర మనస్థాపం చెందాడు. అలాగే సత్యనారాయణ భార్య రేణుక తల్లిదండ్రుల నుంచి మరికొన్ని డబ్బులు రావాల్సి ఉండగా సమయానికి వారు కూడా ఇవ్వకపోవడంతో అప్పుల విషయంలో భార్యాభర్తలకు బుధవారం రాత్రి గొడవ జరిగింది. దీనితో సత్యనారాయణ మరింత మనస్థాపానికి గురై ఇంటి అప్పులు తీర్చే మార్గం కనబడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది అత్తగారి గ్రామమైన కోనాపూర్ వెళ్లి వారి వ్యవసాయ పొలంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో, వారు వెళ్లి చూసేసరికి సత్యనారాయణ మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య రేణుక కుమారులు జశ్వంత్, అజయ్ ఉన్నారు. మృతుడి భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు.



# కామారెడ్డిలో 100% ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలి

**-కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం మున్సిపల్ అధికారులతో సమావేశమై ఆస్తి పన్ను వసూళ్లు, నీటి చార్జీలు, పారిశుధ్య పనులు, భవన నిర్మాణ అనుమతులు, ఇంజనీరింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100% ఇంటిపన్ను వసూలు చేయాలి. బిల్ కలెక్టర్లు రోజువారీ నివేదికలు సమర్పించాలి. నీటి చార్జీలు వసూలు చేసి త్రాగునీటి సరఫరా మెరుగుపరచాలి. పారిశుధ్య సిబ్బంది ఉదయం 5 గంటలకే విధుల్లో ఉండాలి. శానిటరీ కార్మికులకు అవసరమైన రక్షణ సామగ్రి అందించాలి. భవన నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్‌లో మంజూరు చేయాలి. మున్సిపల్ కమీషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలి. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



# టిఎస్ఏ తెలుగు ఆస్ట్రేలియా అసోసియేషన్ ఘనంగా సన్మానం

**-పడిగెల రాజేశ్వర్ రావు**

**రామారెడ్డి ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి ఆస్ట్రేలియాలో స్థిరపడిన తెలుగువారు. అక్కడ అసోసియన్ గా ఏర్పడి స్నేహభావంతో పరాయి దేశంలో కలిసిమెలిసి ఉంటున్న, తెలుగువారి తో ఇటీవల తెలంగాణ నుండి వెళ్లిన తెలంగాణ ముద్దుబిడ్డ పడిగల రాజేశ్వరరావు కు అక్కడి తెలుగువారు టిఎస్ఏ సంస్థ ఫిబ్రవరి 7, 2025న భారతదేశానికి తిరిగి వేస్తున్న సందర్భంగా ఘనంగా గురువారం సన్మానం చేశారు. అతని అపరిమిత సేవలకు, విశిష్ట సేవలకు గుర్తుగా టిఎస్ఏ సంస్థ స్మారక చిహ్నాన్ని పడిగెల రాజేశ్వర్ రావుకు అందజేసింది. రాజకీయ రంగంలో , వార్తా పత్రిక సంస్థలో అందించిన సేవలకుగాను రావు కి జ్ఞాపికను అందించారు. అతని పనితీరుకు, అతని నిబద్ధతకు అతని సహచరులు, అధికారులు అభినందనలు అందించారు. 70 రోజుల ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా వారి అనుభవాలను , తెలుగు ఔన్నత్యాన్ని వారికి వివరించారు. ఆస్ట్రేలియాలో తెలుగు భాష మాట్లాడడం చాలా గౌరవంగా భావిస్తున్నామని తెలియచేశారు. అతని అంకితమైన సేవ మరియు రచనలను జ్ఞాపకార్థం, టి ఎస్ ఏ సంస్థ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మిస్టర్ రావుకు ఒక మెమెంటోను సమర్పించారు. అక్కడ అసోసియేషన్ కుటుంబంలో అంతర్భాగమైన మిస్టర్ రావు, తన సహచరులు మరియు తోటివారి స్నేహభావం ప్రశంసలను సంపాదించాడు. అతని అలసిపోని ప్రయత్నాలు, శ్రేష్ఠతకు,



నిబద్ధత, విజయానికి కీలకపాత్ర పోషించాయి. మెమెంటో ప్రెజెంటేషన్‌కు ప్రముఖులు హాజరయ్యారు. వారు మిస్టర్ రావు సాధించిన విజయాలను ప్రశంసించారు. మరియు అతని భవిష్యత్ ప్రయత్నాలకు అతనికి అన్ని శుభాకాంక్షలు తెలిపారు. మిస్టర్ రావు భారతదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు, టిసిఎ కుటుంబ సభ్యులు అధ్యక్షులు గౌ.విజయ్ కుమార్, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజగోపాల్, వాసుదేవ రావు, అశోక్ కుమార్, సుబ్రహ్మణ్యం నాయుడు ,బచ్చు రమేష్ వారి సేవ పట్ల హృదయపూర్వక కృతజ్ఞత, తెలియజేస్తూ వారు అందజేసిన ప్రశంసలను అందుకున్నారు. అతనికి నిరంతర విజయం ఆనందాన్ని కోరుకుంటుంది. అని తీపి జ్ఞాపకాలను వారితో పంచుకున్నారు.

# బర్డ్ ఫ్లూ వ్యాప్తి

**-కోళ్ల పెంపకదారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్**




**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)**

మహారాష్ట్ర లాతూర్ జిల్లాలో బర్డ్ ఫ్లూ (ఏవియన్ ఇన్ఫ్లుఎంజా) వ్యాప్తి చెందుతుండటంతో కామారెడ్డి జిల్లాలోని కోళ్ల పెంపకదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కోళ్ల రైతులకు, పశుసంవర్థక శాఖ అధికారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న కామారెడ్డి జిల్లాలో ఈ వ్యాధి ప్రభావం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి సోకకుండా ఉండేందుకు పౌల్ట్రీ రైతులు వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ బూస్టర్లు వాడాలని తెలిపారు. అదనంగా, మహారాష్ట్ర నుండి కోళ్ల రవాణాను నివారించేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద కఠిన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కోళ్ల వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. చనిపోయిన కోళ్లను సరైన పద్ధతిలో పారవేయాలని (ప్రాపర్ డిస్పోజల్) సూచిస్తూ, అనుమానాస్పద కేసుల విషయంలో మండల పశు వైద్యాధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి కే. సంజయ్ కుమార్, సహాయ సంచాలకులు శ్రీనివాస్, భాస్కరన్, డాక్టర్ ఆర్. దేవేందర్, పశు వైద్యులు, పారా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి6(ప్రజాజ్యోతి):**



బీజేపీ సంస్థాగత మార్పుల్లో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల అధ్యక్షులను నియమించారు. అందులో భాగంగా నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడిగా గోలిలింగాల గ్రామానికి చెందిన మడపు శ్రీనివాస్ నియామకం అయినట్లు ఆయన తెలిపారు. ఈ సంధర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం పట్ల జిల్లా,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేస్తామన్నారు. కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. సభ్యత్వాల నమోదులో కూడా మంచి స్పందన ఉందన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



తాడ్వాయి( కామారెడ్డి )ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి

తాడ్వాయి మండలం ఏండ్రియాల గ్రామానికి చెందిన భాస్కరరావు కామారెడ్డిలో నూతన గృహప్రవేశనికి హాజరైన కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి. కామారెడ్డి లో నూతన గృహప్రవేశానికి విచ్చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరామన రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి ఎమ్మెల్యే చిత్రపటాన్ని బహుమతిగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరారావు, భాస్కర్ రావు కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.

## బషీరాబాద్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్

-ఉపాధ్యక్షుడు అశోక్ రాజు



బషీరాబాద్ ఫిబ్రవరి 06ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో జయంతి కాలనీలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, అంజిలప్ప, బాలకృష్ణ, రిటైర్డ్ టీచర్ మొగులప్ప, మాజీ సర్పంచ్ నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జయంతి కాలనీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు అశోక్, రాజు, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ , కార్యదర్శి మొగులప్ప ,అధికార ప్రతినిధి దశరథ, ప్రచార కార్యదర్శి మహేష్ కార్యనిర్వాహక సభ్యులు నరేష్, నరసింహులు కృష్ణ ,సందీప్, వంశి, రాకేష్ , కమిటీ సభ్యులు రాములు వెంకటేష్ రమేష్ సంజీవయ్య ప్రవీణ్ కుమార్ రాములు, మల్లేష్ ,రాజు ,రాములు నవీన్ లను గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు, మాపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు కాబట్టి మా వంతు శాయ శక్తులుగా సంఘానికి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య ,మల్లేష్, నర్సింలు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మళ్లీ మొదలైన వీడిసిల పెత్తనం...?









-మాట వినకున్నా, ఎదురు చెప్పినా బహిష్కరణ వేటు

-నిజామాబాద్? జిల్లాలో ఉక్కుపాదం మోపిన సీపీ కల్మేశ్వర్..?

-ఆయన ట్రాన్స్‌ఫర్ కావడం, పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మళ్లీ వీడీసీలు..?

-వీడీసీ వాళ్ళు చెప్పినట్టు వినాల్సిందే..?

-చెప్పినట్లు వినని వారికి కఠిన శిక్షలు అమలు..?

రామారెడ్డి ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి కామారెడ్డి జిల్లాలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ(వీడీసీ)ల పెత్తనం మళ్లీ మొదలైంది. గ్రామ దేవతల జాతర్ల టైంలో అన్ని కులాలను ఒక్క తాటిపైకి తీసుకొచ్చేందుకు గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటైన వీడీసీలు ప్రస్తుతం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. దళితులు, గిరిజనులపై పూర్తి అధికారం చెలాయిస్తూ, తాము చెప్పిందే శాసనం అన్న రీతిలో ప్రవర్తిస్తున్నాయి. గతంలో సీపీ కల్మేశ్వర్ కఠిన చర్యలు చేపట్టడంతో ఇంతకాలం లో లోపల జరిపిన తతంగం తో ఉన్న వీడీసీ సభ్యులు..? సీపీ ట్రాన్స్‌ఫర్‌తో మళ్లీ తమ ఆగడాలు స్టార్ట్ చేశారు. తమ మాట కాదంటే వెంటనే ...? కొన్ని గ్రామాలకు చెందిన వీడీసీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమ మాట కాదన్నా, తమకు వ్యతిరేకంగా మాట్లాడినా వెంటనే సదరు వ్యక్తులకు దారుణ శిక్షలు విధిస్తున్నారు. ఆర్మూర్ సెగ్మెంట్ పరిధిలోని ఎర్గెట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో కల్లు అమ్ముకునేందుకు గతేడాది వరకు రూ.1.30 లక్షలుగా ఉన్న వేలాన్ని ఈ సంవత్సరం వీడీసీ సభ్యులు రూ.2.50 లక్షలకు పెంచారు. ఇందుకు గౌడ కులస్తులు ఒప్పుకోలేదు. దీంతో తమ మాట కాదంటున్నారన్న కోపంతో కల్లు తాగేందుకు సదరు వ్యక్తుల వద్దకూ ఎవరూ వెళ్లొద్దని గ్రామంలో చాటింపు వేయించారు. ఆదేశాలు పాటించని వారికి రూ. 5 వేల ఫైన్ వేస్తామని హెచ్చరించారు.? దీంతో 40 గౌడ కుటుంబాలు నెలన్నర నుంచి గీత వృత్తికి దూరంగా ఉన్నాయి. కుటుంబ పోషణ భారంగా మారిందని వీడీసీని వేడుకోవడంతో వేలానికి సంబంధించిన రూ. రూ.2.50 లక్షలతో పాటు కల్లు బంద్ చేయించాక ఏర్పాటు చేసిన నిఘా కోసం ఖర్చయిన రూ.70 వేలు, 'పెద్దల' ఖర్చు మరో రూ.25 వేలు కలిపి మొత్తం రూ.3.45 లక్షలు చెల్లించి కల్లు అమ్ముకోవాలని చెప్పడంతో గీత కార్మికులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. అలాగే గత నెల మొదట్లో వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో 90, 100, 120 గజాల పంచాయతీ ల్యాండ్‌ను అమ్మేందుకు వీడీసీ సభ్యులు అడ్వాన్స్ తీసుకున్నారు. ఈ అమ్మకాన్ని కొందరు వ్యక్తులు వ్యతిరేకించడంతో ఆగ్రహానికి గురైన వీడీసీ సభ్యులు 8 బీసీ కుటుంబాలపై సంఘ బహిష్కరణ శిక్ష విధించారు. వారికి ఎవరూ సాయం చేయొద్దని, పొలం పనులకు వెళ్లవద్దని, కిరాణ షాపులు, హొటళ్లకు అనుమతించొద్దని హెచ్చరించారు. దీంతో బాధితులు తమకు అవసరమైన వస్తువులను పక్క గ్రామం నుంచి కొనుగోలు చేసుకుంటున్నారు.? లోకల్ బాడీ ఎన్నికల్లో తమ మాట నెగ్గించుకునేలా..! నిజామాబాద్ జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఆర్మూర్, బాల్కొండ పరిధిలోని 221 గ్రామాల్లో వీడీసీల తీరు మొదటి నుంచి వివాదాస్పదంగా మారింది. కల్లు దుకాణాలు, హొటళ్లు, చికెన్, మటన్ షాపులు, కూల్ డ్రింక్‌ల రేట్లను సైతం నిర్ణయిస్తున్న వీడీసీలు వేలం పాట ద్వారా బెల్ట్‌షాప్‌లను కేటాయించే స్థాయికి చేరుకున్నారు. పంచాయతీ ఎన్నికల్లో తాము చెప్పిన వారినే గెలిపించాలని హుకుం జారీ చేయడంతో పాటు గెలిచిన వారు సైతం తమ మాటే వినాలని ఆర్డర్ వేస్తున్నారు. ఐదేండ్ల కింద తొమ్మిది మంది సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలను వీడీసీలు వసూలు చేశాయన్న ఆరోపణలు వినిపించాయి. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏకగ్రీవం చేయడానికి ప్లాన్ చేసిన వీడీసీలు తమకు ఎవరూ ఎదురు మాట్లాడకుండా కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత సీపీ ట్రాన్స్‌ఫర్‌తో..! అసెంబ్లీ ఎన్నికల టైంలో నిజామాబాద్ సీపీగా వచ్చిన కల్మేశ్వర్ సింగనెవార్ వీడీసీలు, సర్వ సమాజ్ కమిటీల పేరుతో చేస్తున్న ఆగడాలు, వారు విధించే శిక్షలను తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 122 మంది వీడీసీ సభ్యులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. దీంతో గ్రామాల్లో వీడీసీ సభ్యుల ఆగడాలు ఆగిపోయాయి. అయితే సదరు సీపీ కల్మేశ్వర్ ట్రాన్స్‌ఫర్ కావడంతో వీడీసీలు మళ్లీ యాక్టివ్ అయ్యాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రజలను తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు వీడీసీ సభ్యులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇంకా రోజురోజుకు వీడిసిల ఆగడాలు అంతా ఇంతా కాదు, అదేవిధంగా స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా విడీసీ సభ్యత్వం కొరకు పోటా పోటీగా సర్పంచి హొదాతో సమానంగా భావిస్తున్నారు అందుకే గ్రామాలలో వీడీసీల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. అని మేధావి వర్గం భావిస్తోంది వీటిపై ప్రభుత్వం గట్టిగా వేయాలని ఇలాంటి వ్యవస్థను పునరావృతం కాకుండా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మోత్కూర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

దోమ ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :





మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చొరవతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఆనంద్ మరియు కార్యకర్తల సమక్షంలో మోత్కూర్ గ్రామ వాసి అయిన పుల్ల అంజిలయ్య మరియు చెంచు కాలనీ లక్ష్మమ్మ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయనిది అనేది పేదలకు క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, చంద్రకాంత్,ఎడ్ల రాములు,ఇంద్రసేన్ అడ్వకేట్,గుండుమల్ల మొగులయ్య,ఎర్ర ఇస్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో మోమిన్ పెట్ మండల్ అభివృద్ధి దిశలో పరుగులు

-స్పీకర్ నిధులతో సిసి రోడ్లు

-ప్రతి గ్రామములో సీసీ రోడ్డు పనులు

మోమిన్ పెట్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చినంక గ్రామాల అభివృద్ధి కోసం శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సిసి రోడ్ల నిమిత్తం అధిక నిధులు తీసుకురావడంతో గ్రామాలలో సిసి రోడ్లు ప్రారంభించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం మోమిన్ పెట్ మండల పరిధిలోని మొరంగపల్లి అమ్రాధి కలాన్ గ్రామాలలో సీసీ రోడ్లను మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు సిసి రోడ్లకు అధిక నిధులు రావడంతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేయటం జరుగుతుందని ఆయన అన్నారు మొరంగపల్లి గ్రామంలో సిసి రోడ్లకు 15 లక్షలు అమ్రాధి కలన్ గ్రామంలో పది లక్షల నిధులతో సిసి రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రతి గ్రామములో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వారు అన్నారు అరులైన



నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు స్థలం ఉండాలని ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు ఐదు లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల వేతనం 26 వేలకు పెంచాలి

-పదవి విరమణ పొందిన కార్మికుడికి రూ 10 లక్షలు ఇవ్వాలి

-సిఐటియు వినాయకుడు శ్రీనివాస్

తాండూర్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి:-

మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి నెలకు రూ 26 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో తాండూర్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్మిక సంఘం నాయకుడు కె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో 60ని వెంటనే అమలు చేసి కార్మికులందరి నిపర్మినెంట్ చేయాలని సీఐటీయూ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ ఔట్సోర్సింగ్ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా కార్మికుడు పదవి విరమణ పొందిన తదుపరి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్




చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కె రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె నరేష్,ఉపాధ్యక్షుడు బి శ్రీనివాస్,వెంకటప్ప, డి లక్ష్మణ్, యం వెంకటప్ప, సహకార్యదర్శులు పి ప్రకాష్,యం బలరాం, కోశాధికారి జె నరేష్,ప్రధాన కార్యదర్శి డి వెంకటయ్య,కమిటీ సభ్యులు డి వీరేశం, యం ఆశప్ప, బి నర్సిములు, యం అశోక్, కే శంకర్, జె రాములు పాల్గొన్నారు.

## రెడ్డి కులస్తులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై వెంటనే చర్యలు తీసుకోవాలి

తీన్మార్ మల్లన్న పై జగద్గిరిగుట్ట పిఎస్ లో ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నాయకులు

కూకట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :

ఎమ్మెల్సీ, జర్నలిస్టు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) రెడ్డి కులస్తులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న తీరును నిరసిస్తూ గురువారం జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీసీ గర్జన పేరిట నిర్వహించిన సభలో రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడారు. కొంతకాలంగా టీవీ కార్యక్రమాల్లో సామాజిక మాధ్యమాల్లో పలు స మావేశాల్లో రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారు. గ్రామాల్లో అన్నికులాల్లో ఎలాంటి తారతమ్యం లేకుండా కలిసిమెలిసి జీవించే ప్రజల మధ్య తన రాజకీయ లబ్ధి కోసం అ నుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రెడ్డి సామాజికవర్గంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు గుజ్జుల బాబు రెడ్డి, తిరుమల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, ఎస్ లక్ష్మారెడ్డి, కే నరసింహారెడ్డి, అనంతరెడ్డి, పి సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, పున్నారెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



మోమిన్ పేట్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి )

మోమిన్పేట్ ఫిబ్రవరి 6 నవ తెలంగాణ

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిశారు గురువారం మోమిన్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్ వికారాబాద్ జిల్లా ఎస్పీ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోమిన్పేట్ మండలంలో ఎలాంటి అవాంఛన సంఘటనలు జరిగిన వెంటనే ఎస్పీ ఆఫీసు కార్యాలయానికి తెలపాలని అన్నారు మండలంలో ఏ పనులు ఏమేమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు నాయకులు పోలీస్ శాఖ వారికి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు సమావేశాలు ప్రోగ్రాములు మీటింగులు ఏర్పాటు చేస్తే పై అధికారులకు సమాచారం ఇవ్వగలరని అన్నారు ఎలాంటి గొడవలకు తావివ్వకూడదు అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బందయ్య యువజన నాయకుడు రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



మోమిన్ పేట్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి )

కాంగ్రెస్ మోమిన్ పెట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోద్దీన్ దిశ, మోమిన్ పెట్ : గ్రామాలాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ మోమిన్ పెట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోద్దీన్ అన్నారు. గురువారంమోమిన్ పెట్ మండల కేంద్రంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు అంబేద్కర్ కాలనీలో పది లక్షల తోసీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగాసిరాజుద్దీన్ మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిం దని, ఉచిత కరెంటు, 500కే వంట గ్యాస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పార్లమెంట్ ఇన్చార్జి సోమారపు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ జాజ్, పటేల్ రైటర్ నరసింహా ఆరోగ్య సామిల్ మోసిన్ అభి సొంసంగ్ ఆనంద్ వాజిద్ ముజ్జు మహేందర్, పరమయ్య బిల్య, నాయక్ పాండు, శ్రీకాంత్ పాల్గొన్నారు.